అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :223 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 17 - ఫిబ్రవరి - 2026

# విశాఖ కొత్త రైల్వే జోన్‌కు వడివడిగా అడుగులు



విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలు

తుదిదశకు దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ

మూడు డివిజన్లకు పరిమితం కానున్న దక్షిణ మధ్య రైల్వే

అమరావతి : సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయి. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఏప్రిల్ 1 నుంచి నూతన రైల్వే జోన్ పట్టాలెక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి. దీంతో దక్షిణ మధ్య రైల్వే 3 డివిజన్లకే పరిమితం కానుంది.

దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. కొత్త రైల్వే జోన్ కు అపాయింటెడ్ డేను కేంద్ర ప్రభుత్వం తొందరలోనే ప్రకటించనున్నట్టు తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి నూతన మిగతా..2లో

# తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..



మే నెల శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల షెడ్యూల్

ఫిబ్రవరి 18న ఆర్జిత సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ ప్రారంభం

ఫిబ్రవరి 24న ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల విడుదల

తిరుమల, తిరుపతి గదుల కోటాను కూడా విడుదల చేయనున్న టీటీడీ

వివిధ తేదీల్లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్న టికెట్లు

అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. 2026 మే నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తేదీల వారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది. మిగతా..2లో

## ఏడింట 5 కార్పొరేషన్‌లను కాంగ్రెస్ కైవసం..

11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా



2

- రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్
- కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం
- జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

హైదరాబాద్: తెలంగాణలో ఐదు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. బీజేపీ, సీపీఐ పార్టీలు చెరో కార్పొరేషన్‌ను దక్కించుకున్నాయి. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండ కార్పొరేషన్లను కాంగ్రెస్, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ, కొత్తగూడెం కార్పొరేషన్‌ను

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త



- వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల
- ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు

హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## నల్గొండను దేశం గర్వించేలా

# తీర్చిదిద్దడమే నా లక్ష్యం



- నల్గొండ మేయర్, డిప్యూటీ మేయర్లకు కోమటిరెడ్డి అభినందనలు
- తన మనసు గర్వంతో నిండిపోయిందని వ్యాఖ్య
- ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తామన్న మంత్రి

హైదరాబాద్ : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ మిగతా..2లో

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు



2

- మహిళలకు ఆలయ ప్రవేశం అంశంపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం
- తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు

ఢిల్లీ : కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

# రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్

## దేశమంతా సీసీ కెమెరాల అనుసంధానం

- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన 'సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. "రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త 'జాతీయ భద్రతా నిర్మాణాన్ని' ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి మిగతా..2లో

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో

# ప్రారంభించిన ప్రధాని మోదీ



- ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోదీ
- భారత్ మండపం, సుష్మాస్వరాజ్ భవన్, అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహణ
- ఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు హాజరైన 20 దేశాల అధినేతలు

ఢిల్లీ : ఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోలో పాల్గొన్న స్టార్టప్‌లతో మోదీ సంభాషించారు. వివిధ స్టాళ్లను సందర్శించిన ప్రధాని, ఎక్స్‌పోలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏఐ పర్యావరణ వ్యవస్థలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రదర్శించే 600 కి పైగా అధిక సంభావ్య స్టార్టప్‌లు, 13 దేశ పెవిలియన్‌లు ఎక్స్‌పోలో పాల్గన్నాయి. ప్రపంచ సాంకేతిక సంస్థలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ భాగస్వాములను ఈ ఎక్స్‌పో ఒకచోట చేర్చింది.

## బిల్ గేట్స్‌కు గన్నవరంలో మంత్రి లోకేశ్ ఘన స్వాగతం



2

- ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న బిల్ గేట్స్
- బిల్ గేట్స్ కు స్వాగతం పలికిన మంత్రులు నారా లోకేశ్, అనిత, అచ్చెన్నాయుడు సత్యకుమార్ యాదవ్
- సచివాలయం వద్ద స్వాగతం పలకనున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి : గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు..

# అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్ట్..

అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.

గచ్చిబౌలి ప్రాంతంలో ఈగల్ టీమ్ నిర్వహించిన తనిఖీల్లో కొకైన్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టైంది.

ట్రావెల్స్ బస్సులను వినియోగించడం ద్వారా అనుమానం రాకుండా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చినట్లు వెల్లడైంది.



హైదరాబాద్, ఫిబ్రవరి16 : హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ అక్రమ రవాణా మరోసారి బయటపడింది. గచ్చిబౌలి ప్రాంతంలో ఈగల్ టీమ్ నిర్వహించిన తనిఖీల్లో కొకైన్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టైంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 32 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో భాగంగా పోలీసులు కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోదాలు నిర్వహించారు. అక్కడ డ్రగ్స్ నిల్వ చేసి, నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్‌ను గోప్యంగా నిల్వ చేసి, అవసరమైనప్పుడు

## ఏపీకి విచ్చేసిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక

# ఛైర్మన్ బిల్ గేట్స్

అమరావతిలోని సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో భేటీ

గేట్స్ కు మంత్రులను పరిచయం చేసిన చంద్రబాబు



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మైక్రోసాఫ్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ సమావేశమయ్యారు. ఈ ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న బిల్ గేట్స్... అక్కడి నుంచి నేరుగా అమరావతిలోని సచివాలయానికి చేరుకున్నారు. సెక్రటేరియట్ వద్ద ఆయనకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. అనంతరం బిల్ గేట్స్ కు మంత్రులను చంద్రబాబు పరిచయం చేశారు. ఆ తర్వాత వీరితో బిల్ గేట్స్ బృందం సమావేశమయింది. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలు ఇవిగో.

## మొదటి పేజీ తరువాయి

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. "రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత" అని మంత్రి ప్రకటించారు. "నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

## తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..

### తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:

ఫిబ్రవరి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.ఫిబ్రవరి 21: కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటాను అందుబాటులోకి తేనున్నారు. ఫిబ్రవరి 23: ఈ రోజున మూడు వేర్వేరు కోటాలను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఫిబ్రవరి 24: భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల బుకింగ్ కోటాను అందుబాటులో ఉంచుతారు. ఫిబ్రవరి 27: ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది.

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు
## 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు

ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది. మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవడం వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్ కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు.

## ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..
## 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

సీపీఐ దక్కించుకున్నాయి. రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా 49వ వార్డు కార్పొరేటర్ ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా మజ్లిస్ పార్టీ 54వ వార్డు కార్పొరేటర్ సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

### 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా

కోరం లేకపోవడం వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. జనగాం, తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్ నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

## బిల్ గేట్స్‌కు గన్నవరంలో మంత్రి లోకేశ్ ఘన స్వాగతం

ఆయనకు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, కె.అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌తో పాటు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిల్ గేట్స్‌తో పాటు అధికారులు, మంత్రుల బృందం సచివాలయానికి బయల్దేరారు. ఈ పర్యటనలో బిల్ గేట్స్‌తో పాటు ఫౌండేషన్‌కు చెందిన ఆరుగురు ప్రతినిధుల బృందం కూడా సచివాలయానికి రానుంది. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో వారు సమావేశమవుతారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్)ను బిల్ గేట్స్ సందర్శించనున్నారు. ఆర్టీజీఎస్ ద్వారా అమలవుతున్న విధానాలు, అందుతోన్న ఫలితాలను సీఎం చంద్రబాబు గేట్స్‌కు వివరించనున్నారు. అనంతరం సీఎం, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు బిల్ గేట్స్ బృందంతో సమావేశమై.. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అమలు చేస్తున్న ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై కీలక చర్చలు జరపనున్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు.. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్ట్..

పోలీసుల విచారణలో ఈ ముఠా డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ద్వారా రవాణా చేస్తున్నట్లు బయటపడింది. ఈ విధంగా రవాణా చేయడం ద్వారా పోలీసులు గుర్తించకుండా ఉండాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ట్రావెల్స్ బస్సులను వినియోగించడం ద్వారా అనుమానం రాకుండా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చినట్లు వెల్లడైంది. ఈ ముఠా గ్రాముకు రూ.7,000కు కొకైన్ కొనుగోలు చేసి, నగరంలో గ్రాముకు రూ.12,000కు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విధంగా భారీ లాభాలు పొందుతున్నట్లు విచారణలో తేలింది. నగరంలోని ఐటీ ఉద్యోగులు, యువత ప్రధానంగా ఈ డ్రగ్స్ వినియోగదారులుగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డ్రగ్స్ సరఫరా కోసం ముఠా ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా వాట్సాప్ కాల్స్ ద్వారానే వినియోగదారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఫోన్ కాల్స్ చేయడం లేదా ప్రత్యక్షంగా కలవడం చేయకుండా.. వాట్సాప్ కాల్స్ ద్వారా మాత్రమే ఆర్డర్లు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

డెలివరీ కోసం డెడ్ డ్రాప్ పద్ధతి..

డ్రగ్స్ డెలివరీ కోసం డెడ్ డ్రాప్ పద్ధతిని ఉపయోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ విధానంలో డ్రగ్స్‌ను ఒక నిర్దిష్ట ప్రాంతంలో వదిలి, వినియోగదారులకు ఆ లొకేషన్‌ను తెలియజేస్తారు. వినియోగదారులు అక్కడికి వెళ్లి డ్రగ్స్‌ను తీసుకెళ్తారు. ఈ విధానం ద్వారా సరఫరాదారులు, వినియోగదారులు ప్రత్యక్షంగా కలవకుండా ఉండటం వల్ల పోలీసులు గుర్తించడం కష్టమవుతుంది. మరో కీలక అంశం ఏంటంటే, ముఠా సభ్యులు తమ బ్యాంక్ అకౌంట్లను వినియోగించకుండా, స్నేహితుల బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విధంగా తమ అసలు గుర్తింపును దాచడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులకు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారు కొకైన్ వినియోగించినట్లు నిర్ధారణ అయింది. ఈ కేసులో ఇప్పటివరకు 15 మంది డ్రగ్స్ వినియోగదారులను పోలీసులు గుర్తించారు. వారిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## సేరూ అప్పు కట్టేస్తా! - రెండేళ్ల క్రితం
## కుదవపెట్టుకున్న నగలు ఇచ్చేయవా!

### పుత్తడి ధర భారీగా పెరగడంతో కొత్త సమస్య ప్రారంభం
### ఏళ్ల కిందట తాకట్టు బంగారాన్ని విడిపించుకోవాలని వినియోగదారుల పాట్లు
### తాకట్టు వివాదాలతో పోలీసుల వద్దకు చేరుకున్న వివాదాలు

ఢిల్లీ : రష్యా-యుక్రెయిన్ యుద్ధం పుణ్యమా, మారిన అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో బంగారానికి డిమాండ్ భారీగా పెరిగింది. డాలర్లకు బదులు ప్రపంచ దేశాలు పుత్తడి కొనుగోళ్లు ప్రారంభించాయి. ఫలితంగా ఏడాది గోల్డ్ రేట్ డబుల్ అయింది. దీంతో సామాన్య ప్రజలు పసిడి తీసుకోవాలంటే హడలిపోతున్నారు. ఉన్న బంగారాన్ని జాగ్రత్తగా పరుచుకుంటున్నారు. గతంలో వివిధ కారణాల వల్ల తాకట్టుపెట్టి వదిలేసుకున్న బంగారం గురించి ఆరా తీయడం మొదలు పెట్టారు. అప్పట్లో కొందరు బంగారం తాకట్టు పెట్టి ఆర్థిక ఇబ్బందుల వల్ల డబ్బులు చెల్లించకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. తీసుకున్న అప్పు కంటే ఇప్పుడు బంగారం విలువ భారీగా పెరిగి పోవడంతో మళ్లీ ఇప్పుడు ఆ డబ్బులు ఇస్తామని తమ నగలను తిరిగి ఇచ్చేయమని కొందరు తాకట్టు వ్యాపారుల వద్దకు వెళ్తున్నారు. అయితే ఇక్కడే సమస్య మొదలవుతోంది. ఏళ్ల క్రితం ఇచ్చిన నగలకు వడ్డీ, అసలు కట్టేస్తామని దుకాణాలు, ఆఫీసుల వద్దకు వెళ్లితే వాళ్లు తాకట్టు వ్యాపారులు షాకిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆ నగలను వెనక్కి తీసుకోలేరన్న నమ్మకంతో వ్యాపారులు అప్పుడే దాన్ని విక్రయించడం, కరిగించేసి బిస్కెట్లు చేయించుకున్నారు. నగరంలో ఇటీవల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పరిష్కారం కాకపోవడంతో ఠాణాలకు : హైదరాబాద్ లోని చార్మినర్ , సికింద్రాబాద్ , ఖైరతాబాద్ పరిధిలో బంగారం దుకాణాలు, ఆభరణాల తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ వ్యాపారులు ఇలా నగలు తాకట్టు పెట్టుకొని డబ్బులు ఇస్తుంటారు. ఏళ్లుగా ఈ దందా నడుస్తోంది.

# విశాఖ కొత్త రైల్వే జోన్‌కు వడివడిగా అడుగులు

## మొదటి పేజీ తరువాయి

రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభింపజేయాలని రైల్వేశాఖ భావిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వర్గాలకు సంకేతాలు అందినట్లు తెలుస్తోంది. ఇది అమల్లోకి వస్తే 6 డివిజన్లతో సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లకే పరిమితం కానుంది. మిగతా విజయవాడ, గుంటూరు, గుంతకల్లుతో పాటు తూర్పు కోస్తా జోన్‌లోని కొంతభాగంతో కలిపి కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్‌తో కలిపి దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటుకానుంది. ఇంత తక్కువ సమయం సరిపోతుందా : కొత్త జోన్‌కు ఏప్రిల్ 1 అపాయింటెడ్ డే. దీనికి ఇంకా 6 వారాలే సమయం ఉంది. కొత్త జోన్ ప్రారంభానికి ఇంత తక్కువ సమయం సాంకేతికంగా సరిపోతుందా అన్న కోణంలోనూ రైల్వే బోర్డులో చర్చ జరిగినట్లు తెలిసింది. సాధ్యాసాధ్యాలపై కొద్దిరోజుల్లోనే స్పష్టత వస్తుందని నెలాఖరుకల్లా కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ రావచ్చంటూ దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం అధికారులు అంటున్నారు. డివిజన్ల వారీగా విభజన, సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, ఆదాయ వ్యయాలు, రైళ్ల నిర్వహణ సహా పలు అంశాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక రైల్వేబోర్డుకు 9 నెలల క్రితమే చేరింది. ఏపీ విభజన చట్టంలో విశాఖ కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. నూతన జోన్‌కు కేంద్ర మంత్రి వర్గం 2025 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. కొన్ని నెలల నుంచే కొత్త జోన్ జీఎం, విభాగాధిపతులను బోర్డు దశల వారీగా నియమిస్తోంది. డివిజన్లలో మార్పులు, చేర్పులు : నూతన జోన్ ఏర్పాటుతో ఇప్పటి వరకు ఉన్న డివిజన్లలో కొన్ని మార్పులు, చేర్పులు జరగనున్నాయి. గుంతకల్లు డివిజన్‌లో ఉన్న రాయచూరు-వాడి 108 కిలోమీటర్ల సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు పరిమితం కానుంది. విష్ణుపురం-పగిడిపల్లి, విష్ణుపురం-జాన్‌పహాడ్ 142 కిలోమీటర్ల




మార్గాలు ప్రస్తుతం గుంటూరు డివిజన్‌లో ఉండగా అవి సికింద్రాబాద్‌కు బదిలీ కానున్నాయి. 46 కిలోమీటర్ల మోటుమర్రి-కొండపల్లి మార్గం సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్ పరిధిలోకి వెళ్లనుంది. ఇదిలా ఉండగా మరోవైపు సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి 54 ఎకరాలు కేటాయించారు. పరిపాలన భవనానికి ఖర్చు రూ.192 కోట్లుగా అంచనా. ఈ నిర్మాణంలో దాదాపు 12 అంతస్తులు ఉండనున్నాయి. దీని విస్తీర్ణం లక్ష చదరపు అడుగులుగా ఉంది.

# ముగిసిన బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటన

## మొదటి పేజీ తరువాయి

కోసం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఏపీలోని వివిధ ప్రాజెక్టులకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి: వైద్యరంగంలో తెచ్చిన మార్పులు-సాధించిన ఫలితాలపైనా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బిల్ గేట్స్ అమరావతి పర్యటన చారిత్రాత్మకమన్న సీఎం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పర్యటన దోహదం చేస్తుందని అన్నారు. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగంలో హైదరాబాద్ మేటిగా నిలబడిందని తెలిపారు. ఏపీలో అన్ని వనరులు ఉన్నాయి, ఇప్పుడు సంపద సృష్టి జరగాల్సి ఉందని అన్నారు. బిల్ గేట్స్ సహకారంతో వివిధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తామని వెల్లడించారు. 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నామన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానమన్న సీఎం ఇందుకు సాంకేతికతని విస్తృతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. అమరావతి డిజైన్ అండ్ ఫౌండ్రీ, క్వాంటం వ్యాలీగా ఆవిష్కృతం అవుతుందన్నారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లును తీర్చిదిద్దుతున్నామన్నారు.

### యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్

ఎలక్ట్రానిక్స్-ఏరో సిటీగా లేపాక్షి, ఎలక్ట్రానిక్స్-స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తున్నామన్నారు. విద్యారంగంలో అధునిక విధానాలను పాటిస్తున్నాం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా బోధనలో మార్పులు చేస్తున్నామన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామన్నారు. మెరుగైన ప్రజారోగ్య సేవలు అందించేందుకు అత్యున్నత స్థాయి నిపుణులతో సలహా మండలి ఏర్పాటు చేశామని వివరించారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ విధానం ప్రజలకు ముందస్తుగానే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సాంకేతిక వినియోగాన్ని టెక్ దిగ్గజం బిల్ గేట్స్ ప్రశంసించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని మెచ్చుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని కొనియాడారు. అమరావతి రాజధాని నిర్మాణంలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక గ్రేట్ వర్క్ అని కితాబిచ్చారు.

బిల్ గేట్స్ కితాబు: అమరావతిలోని రియల్‌టైం గవర్నెన్స్ కేంద్రం -ఆర్టీజీఎస్ ను గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన గేట్స్‌కు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ సాదర స్వాగతం పలికారు. హలో ఫ్రెండ్! హౌ ఆర్ యూ ? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. తాను బాగున్నానని, మీరెలా ఉన్నారంటూ బిల్ గేట్స్ ను చంద్రబాబు ఆ తర్వాత మంత్రివర్గ సహచరులు, సీఎంఓ అధికారులను పరిచయం చేశారు. అక్కడి నుంచి ఆర్టీజీఎస్ కేంద్రానికి వెళ్లారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని బిల్‌గేట్స్‌కు సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు సులభతరం చేయడం బాగుందని గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.౦ ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్నిసేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు చంద్రబాబు తెలిపారు.

'గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుంది, గ్రేట్ వర్క్ ': ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తూ కీలక సూచీల ద్వారా జీఎస్ డీపీ వృద్ధిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. పన్ను వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందన్న గేట్స్ ప్రశంసించగా జీఎస్టీ విధానంతో దేశంలో పన్నుల వసూళ్లు కూడా గణనీయంగా పెరిగిందని సీఎం చెప్పారు. ఇదే సమయంలో ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్ గేట్స్ అడగ్గా చంద్రబాబు వివరించారు. రాజధానిలో 30శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందని, గ్రేట్ వర్క్ అని బిల్ గేట్స్ మెచ్చుకున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ సేవల వివరణ: ఇక గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి బిల్ గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి పరీక్షల వివరాలు ఎలా నమోదు చేస్తున్నారని అడిగారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డుల ఆధారంగా లైఫ్ స్టైల్ , ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం చెప్పారు. "దట్స్ నైస్" అంటూ సంజీవని ప్రాజెక్టు అమలును బిల్ గేట్స్ ప్రశంసించారు. డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ వ్యయానికే అందితే పేదలకు వెసులుబాటు ఉంటుందని గేట్స్ అభిప్రాయపడ్డారు.

## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు
# రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్

## మొదటి పేజీ తరువాయి

'ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్' ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది" అని షా అన్నారు.

సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. "దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు" అని తెలిపారు. అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. "నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం." అని అన్నారు.

భద్రతకు స్వర్ణయుగం



గత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో 'స్వర్ణయుగం'గా అమిత్ షా అభివర్ణించారు. "2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు" అని వివరించారు.

### ఈశాన్యంలో శాంతి పవనాలు

ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. "అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం" అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. "రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడంపైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం" అని చెప్పారు.

### ఢిల్లీ పోలీసులకు ప్రశంసలు

దేశ రాజధాని రక్షణలో ఢిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. "పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, ఢిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం" అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# పురపోరులో సత్తా చాటిన బీఆర్ఎస్

సాధారణంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎప్పుడూ అధికార పక్షానికి మంచి మెజారిటీ లభిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తర్వాత కూడా సాధారణంగా మున్సిపాలిటీ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు మూడు నాలుగు ఏండ్ల గడువు ఉన్న సమయంలోనే జరిగాయి. ఇప్పుడు కూడా తెలంగాణలో కాంగ్రెస్‌కు ఇంకా 33 నెలల పదవీ కాలం ఉన్న సమయంలోనే మున్సిపల్ ఎన్నికలు జరిగాయి.తెలంగాణ వార్తలు అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా గడువు ఉండడం వల్ల సహజంగా అధికార పక్షానికి ఫలితాలు అనుకూలంగా ఉండాలి. అయితే గతంలో అధికారంలో ఉన్న పార్టీలకు లభించిన విజయం కన్నా ఈ సారి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన మెజారిటీ తగ్గింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ సాధారణ ఎన్నికల్లో ఓడిపోయిన సందర్భాలే ఎక్కువ. 2020లో తెలంగాణలోని 120 మున్సిపాలిటీలు, 9 మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు జరిగితే అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 110 మున్సిపాలిటీల్లో, ఏడు మున్సిపల్ కార్పొరేషన్‌లలో విజయం సాధించింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాలుగు మున్సిపాలిటీల్లో మాత్రమే గెలుపొందింది. ఒక్క కార్పొరేషన్ కూడా దక్కించుకోలేదు. అంటే మొత్తం సీట్లల్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కేవలం మూడు శాతం సీట్లు మాత్రమే గెలిచింది. మూడేండ్లు గడిచిన తర్వాత 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మున్సిపాలిటీల్లో మూడు శాతం సీట్లు సాధించడం అనేది, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి అడ్డంకి కాలేదు. అదే విధంగా వార్డుల విషయంలోనూ ఇలానే ఉన్నది. అప్పుడు బీఆర్ఎస్ 1686 వార్డుల్లో విజయం సాధిస్తే కాంగ్రెస్ 569 వార్డుల్లో మాత్రమే విజయం సాధించింది. 2020లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ సాధించిన ఫలితాలతో పోలిస్తే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ చాలా ఎక్కువ సీట్లు సాధించింది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ 1347 వార్డుల్లో విజయం సాధిస్తే ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ 723 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 52 శాతం వార్డుల్లో గెలిస్తే బీఆర్ఎస్ 30 శాతం వార్డులను కైవసం చేసుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సగం సీట్లు సాధించినా మున్సిపాలిటీ ఎన్నికల్లో మాత్రం 261 వార్డులు, దాదాపు 10 శాతం సీట్లు మాత్రమే సాధించి, మూడో స్థానానికి పరిమితమైంది. మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన మూడేండ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భిన్నంగా రావడం



అనేక సార్లు జరిగింది. ఎక్కు వసార్లు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలకు పూర్తి భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. 2004లో శాసనసభ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2005లో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మున్సిపాలిటీల సంఖ్య 96, వీటిలో టీడీపీ 20 మున్సిపాలిటీల్లో మాత్రమే గెలిచే అవకాశం ఉన్నది అని ఎన్నికలకు ముందు టీవీ 9 సర్వే ప్రకటించింది. కాంగ్రెస్‌తో కుమ్మక్కు అయి ఈ సర్వే ప్రకటించారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఆరోపణలు చేశారు. తమ పార్టీ కార్యక్రమాలకు టీవీ 9ను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు. టీవీ 9 బాధ్యులు ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లి, చంద్రబాబుకు వివరణ ఇచ్చుకున్నారు. వాస్తవానికి అధికార పక్షానికి ఉండే అనుకూలత, శాసనసభ్యులకు ఉండే ఓటింగ్, వంటి కారణాలతో టీడీపీకి ఆ 20 కూడా రావని గట్టి నమ్మకం ఉండే ది. ఇక ఫలితాలు వచ్చాక చూస్తే చివరకు ఆ 20 కూడా రాలేదు. టీడీపీ కేవలం ఎనిమిది మున్సిపాలిటీల్లో మా త్రమే గెలిచింది. 82 మున్సిపాలిటీలతోపాటు తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్‌లను కాంగ్రెస్ గెలుచుకున్నది. వైఎస్ఆర్ నాయకత్వంలో మున్సిపాలిటీల్లో 90 శాతం విజయం సాధించిన కాంగ్రెస్‌కు.. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 294 అసెంబ్లీ సీట్లకుగాను 156 అసెంబ్లీ సీట్లు, 36.56 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. టీడీపీకి 92 సీట్లు లభించాయి. ఉమ్మడి రాష్ట్రంలో 92 సీట్లతో బలమైన ప్రతిపక్షం ఉండడం అదే మొదటి సారి. అంతకుముందు ఎప్పుడూ ప్రతిపక్షానికి అన్ని సీట్లు లేవు. 1981-82లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్, ఆ ఎన్నికల తర్వాత పుట్టిన టీడీపీ చేతిలో అసెంబ్లీ ఎన్నికల్లో మట్టికరిచింది. ఉమ్మడి రాష్ట్రంలో 1987లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ మెజారిటీ సీట్లలో గెలిచింది. 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి కాంగ్రెస్ గెలిచింది. చెన్నారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ 183 సీట్లతో అధికారంలోకి వచ్చింది. 2021లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేసింది. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి అదొక రికార్డ్. 95 శాతం సీట్లు ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే వచ్చాయి. 1500 వార్డుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే టీడీపీ వంద వార్డులకు పరిమితమైంది. 75 మున్సిపాలిటీలు, 12 మున్సిపల్ కార్పొరేషన్‌లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ విజయం సాధించింది. రెండేండ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 అసెంబ్లీ సీట్లు సాధించి ప్రతిపక్ష హోదా కూడా పొందలేక పోయింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడిచిపోయింది. రెండేండ్లలోనే ఐదేండ్లకు సరిపోయేంత వ్యతిరేకత మూటకట్టుకున్నది. మున్సిపాలిటీ ఎన్నికల్లో 95 శాతం సీట్లు సాధించిన వారు కూడా ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన ఎన్నికల చరిత్ర ఉన్నది. ఇప్పుడు తెలంగాణలో 1347 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే, బీఆర్ఎస్ 716 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ అధికారానికి ఇంకా 33 నెలల సమయం ఉన్నది. బీఆర్ఎస్ పుంజుకోవడానికి ఈ సమయం సరిపోతుంది. తెలంగాణలోఉత్కంఠ రేకెత్తించిన పురపోరులో ఇక ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ సాధించిన ఫలితాలు చాలా మెరుగైనవే. గతంలో అధికార పార్టీలు పురపోరులో దక్కిం చుకున్న స్థానాలతో పోల్చితే కాంగ్రెస్ కైవసం చేసుకున్నవి చాలా తక్కువేనని స్పష్ట మవుతున్నది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ 1347 వార్డుల్లో విజయం సాధిస్తే ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ 723 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 52 శాతం వార్డుల్లో విజయం సాధిస్తే బీఆర్ఎస్ 30 శాతం వార్డులను కైవసం చేసుకుంది. బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లు సాధించినా మున్సిపాలిటీల్లో మాత్రం 261 వార్డులతో దాదాపు 10 శాతం సీట్లు మాత్రమే సాధించింది.

## ఎల్లారెడ్డిపల్లిలో గ్రామపంచాయతీ

# సిబ్బంది వనపర్తి తిరుపతి మృతి

దిగ్భ్రాంతికి గురైన మాజీ సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది అయినటువంటి వనపర్తి తిరుపతి ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి దిగ్భ్రాంతికి గురైనాడు. తన హయాంలో గ్రామపంచాయతీ సిబ్బందిగా వనపర్తి తిరుపతిని నియమించుకోగా..తాను శానిటేషన్ పనులను చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో క్రీయాశీలకంగా వ్యవహరించేవాడని, సర్పంచ్ చెప్పితేనే పనులు చేస్తా లేకుంటే లేదనేవాడు కాదని, గ్రామస్తులు చెప్పినట్లుగా గ్రామంలో శానిటేషన్ పనులను చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నాడని పెంతల రాజేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మృతదేహాన్ని సందర్శించి..మృతి చెందిన వనపర్తి తిరుపతికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతిచెందిన వనపర్తి తిరుపతి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మూడెత్తుల రాజు, ఆర్ వేణు, బింగి రామచంద్రం, నిమ్మల రాజు, నిమ్మల రాములు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కృపతో తెలంగాణ

## ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి..

పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి.



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజున ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరిగింది. శివపార్వతుల కళ్యాణానికి గ్రామంలోని స్వర్ణకారుడు లక్కాపూరి రమేష్ పుస్తెలు, మట్టెలను తీసుకురాగా..దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆ శివపార్వతుల అనుగ్రహంతో ప్రజలంతా కలకాలం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలిగేటి సులోచన-సమ్మయ్య దంపతులు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా..గ్రామంలోని ప్రజలంతా తండోపతండాలుగా తరలివచ్చి భోజనం చేసి అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లెపల్లి శశికళ-వీరన్న గౌడ్ దంపతులు, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి సులోచన-సమ్మయ్య దంపతులు, దేవాలయ కమిటీ అర్చకులు శ్రీధరాచార్యులు, రామానుజాచార్యులు, గ్రామ ఉప సర్పంచ్ రేణికుంట్ల రవి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు ఉపాధ్యాయురాలి సొంతం





**విజేత, మసాయిపేట :** జాతీయ స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు పొందిన డాక్టర్ పాతూరి స్వప్నశ్రీ ,తాను చేసిన ఎన్నో సేవ కార్యక్రమాలకు జాతీయ స్థాయి గురుదేవోభవ సేవ పురస్కారాలు ట్రస్ట్ నుండి ఈ అవార్డు లభించింది. కార్యక్రమం ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం లో జరిగింది. కార్యక్రమం లో గురుదేవోభవ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ మాజీ మంత్రి, గ్రంథ రచయిత, పద్మ భూషణ్ అవార్డు గ్రహిత, విశ్వ హిందీ పరిషత్, కేంద్ర హిందీ సలహ దారుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. డాక్టర్ పాతూరి స్వప్నశ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్స్, అనాథ శరణాయాలకు డొనేషన్స్, అబ్యూస్డ్ బాలికలకు చేయూత, పేద విద్యార్థులకు ఫీజులు అందచేశారు. గర్ల్ చైల్డ్ మ్యారేజస్ ను అడ్డుకున్నారు. సేవ కార్యక్రమాలతో పాటు విద్య రంగంలో తన వంతు కృషి చేస్తున్నారు.డాక్టర్ పాతూరి స్వప్నశ్రీ మాట్లాడుతూ తాను భగవంతుని హుండీ లో వేసే దక్షిణలకు బదులుగా ఉన్నదానితో చేసే ఈ కొద్ది సేవతో, తన పిల్లల పై ఆ భగవంతుని దయ ఉండాలని కోరుకుంటున్నాను, అని తెలిపారు. తన కుమారునికి జరిగిన ఆక్సిడెంట్ మరింతగా తనను సేవ రంగం వైపు మరల్చినది అని తెపిపారు. మంచి కార్యం తలపెడితే ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్నానని, అయినా తన కార్యక్రమాలు కొనసాగిస్తానని, తెలిపారు.ఈ అవార్డు, మరింత చురుకుగా పనిచేసెల ప్రేరణాదాయకం అని పేర్కొన్నారు.

## చాకలి పల్లి గ్రామం

## ఎర్రగట్టు శివయ్యకు వైభవంగా అభిషేకం



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం పరిధిలోని చాకలి పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎర్రగట్టు మీద వెలసిన శివలింగానికి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, సోమవారం స్వామివారికి అంగరంగ వైభవంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమాలు, హారతులు, ప్రసాదా నైవేద్యాలు స్వామివారికి సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదానాలు అందజేశారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, నరసింహ, నాగేంద్రం, బాలరాజు, నాగయ్య, అరవింద్ రెడ్డి, మన్యం నాయక్, రఘు రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మునీందర్, కృష్ణయ్య, గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బూర్నపల్లి గట్టు మల్లన్న

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



**విజేత:జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రఖ్యాత శైవక్షేత్రం అయిన టేకుమట్ల మండలం బూర్నపల్లి గట్టు మల్లన్న జాతరలో నిర్వహించిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుట్టపై ఉన్న మల్లన్నను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గట్టు మల్లన్న జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, బూర్నపల్లి గట్టు మల్లన్న ఆలయం అభివృద్ధికి అవసరమైన రూ.50 లక్షల నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, గుట్ట కింది నుండి పైనున్న మల్లన్న ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు మరియు అభిమానులు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

## మహా శివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని

## దేవాలయాలను సందర్శించి మొక్కులు

## సమర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..





**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం లోని మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రోజున దేవాలయాలను సందర్శించి మొక్కులు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. మొగుళ్లపల్లి మండలం పర్ల పల్లి గ్రామం చెన్నకేశవస్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య గండ్ర వెంకటరమణారెడ్డిని ఘనంగా సన్మానించారు. మరియు పెద్దకోమటి పల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.అనంతరం, టేకుమట్ల మండలం, బూర్ణపల్లి గ్రామంలోని గట్టు మల్లన్న స్వామి ఆలయంను, చిట్యాల మండలం, ఒడితల గ్రామంలోని శివాలయం ను,గణపురం మండలంలోని కోటగుళ్ళు గణప్పేశ్వరాలయం ను దర్శించుకుని, అక్కడి బోలా శంకరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులతో కలిసి శివ నామస్మరణ చేసి శివుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, , నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## యూరియా ఆన్లైన్

## యాప్ తో రైతులకు అందని యూరియా..

పంట చేతికి వచ్చే టైం లో యూరియా బస్తాలు అందక ఇబ్బందులు పడుతున్న రైతులు..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆన్లైన్ యాప్ ద్వారా యూరియా బస్తాలు అందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం నుండి యూరియా బస్తాల కొరత తెలంగాణలో ఏర్పడడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. చెప్పులు క్యూ లైన్ లో పెట్టి గంటల తరబడి వేచి వున్నా కూడా యూరియా బస్తాలు దొరకక గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న రైతులు. ఈ మధ్యకాలంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆన్లైన్ ఆప్ రాగా యూరియా బస్తాలు అన్లోడ్ అయిన వెంటనే కొన్ని నిమిషాల వ్యవధిలోనే బస్తాలు అయిపోతున్నాయని పంట చేతికి వచ్చే టైంలో యూరియా బస్తాలు అందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత వర్షాకాలం పత్తి పంట వర్షలు బాగా పడి పంట చేతికి రాక నష్టం వాటిల్లిందని ఈ వేసంగిలోనైనా మొక్కజొన్న పంట లాభం వస్తుందంటే యూరియా బస్తాలు దొరకక నష్టం వాటిళ్లే పరిస్థితి ఉందని రైతులు లోలోపట మదన పడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఆన్లైన్ యాప్ ద్వారా కాకుండా నేరుగా యూరియా రైతులకు అందించాలని లేనియెడల కౌలు రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ఈ ఆన్లైన్ య ప్ ద్వారా కాకుండా నేరుగా రైతులకు యూరియా బస్తాలు అందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అన్నదాతలు వేడుకుంటున్నారు.

## చైర్మన్,వైస్ చైర్మన్ పిఠము

## దక్కించుకున్న కాంగ్రెసు పార్టీ...





**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. మున్సిపాలిటీ 34 వర్డ్స్ ఉండగా 7వ వార్డు కౌన్సిలర్ దావ స్వాతి చైర్ పర్సన్ గా పీఠం దక్కించుకున్నారు.అలాగే 17వ వార్డు కౌన్సిలర్ రాగంశెట్టి సత్యనారాయణ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేపట్టారు బెల్లంపల్లి లో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా ఇండిపెండెంట్ 4 బిజెపి 1 కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించగా ఫోరం 19 స్థానాలతో చైర్మన్ పదవి, వైస్ చైర్మన్ పదవులతో గెలుపొందింది. ఓట్ల లెక్కింపు రోజే గెలుపొందిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ క్యాంపు తరలించింది. క్యాంపును మహారాష్ట్రకు తరలించగా మూడు రోజులు అనంతరం ఈరోజు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు కౌన్సిలర్లు చేరుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ 14 సీట్లు తో క్యాంపుకు వెళ్లిన ఇండిపెండెంట్ కౌన్సిలర్లను బుజ్జగింపుల్లో విఫలమై ప్రస్తుతం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి చేరుకోలేకపోయారు. మొత్తం మీద బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి దక్కించుకుంది. చైర్మన్గా దావా స్వాతి వైస్ చైర్మన్గా రగం శెట్టి సత్యనారాయణ ప్రమాణస్వీకారం నిర్వహించారు ఈ ప్రమాణస్వీకారాలను సబ్ కలెక్టర్ మనోజ్ , ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

## కాంగ్రెస్ ఖాతాలో చైర్మన్,వైస్ చైర్మన్ పీఠాలు

**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి లో చైర్మన్,వైస్ చైర్మన్ పిఠము దక్కించుకున్న కాంగ్రెసు పార్టీ. బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. మున్సిపాలిటీ 34 వర్డ్స్ ఉండగా 7వ వార్డు కౌన్సిలర్ దావ స్వాతి చైర్ పర్సన్ గా పీఠం దక్కించుకున్నారు.అలాగే 17వ వార్డు కౌన్సిలర్ రాగంశెట్టి సత్యనారాయణ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేపట్టారు. బెల్లంపల్లి లో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా ఇండిపెండెంట్ 4 బిజెపి 1 కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించగా ఫోరం 19 స్థానాలతో చైర్మన్ పదవి, వైస్ చైర్మన్ పదవులతో గెలుపొందింది. ఓట్ల లెక్కింపు రోజే గెలుపొందిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ క్యాంపు తరలించింది. క్యాంపును మహారాష్ట్రకు తరలించగా మూడు రోజులు అనంతరం ఈరోజు బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు కౌన్సిలర్లు చేరుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ 14 సీట్లు తో క్యాంపుకు వెళ్లిన ఇండిపెండెంట్ కౌన్సిలర్లను బుజ్జగింపుల్లో విఫలమై ప్రస్తుతం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి చేరుకోలేకపోయారు. మొత్తం మీద బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి దక్కించుకుంది. చైర్మన్గా దావా స్వాతి వైస్ చైర్మన్గా రగం శెట్టి సత్యనారాయణ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణస్వీకారాలను సబ్ కలెక్టర్ మనోజ్ , ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

## టేకుమట్లలో అగ్ని మాపక కేంద్రం

## ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలం

సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అగ్ని మాపక కేంద్రం ఈ మూడు మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని, తద్వారా ధన, ప్రాణ నష్టం సంభవిస్తుందనిఅన్నారు. నిన్నటి రోజున రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన రైతు గడ్డి కట్టలకు నిప్పు అంటుకోగా భూపాలపల్లి నుండి అగ్ని మాపక కేంద్రం గ్రామానికి చేరుకునే సరికే అవి అగ్నికి ఆహుతి అయ్యాయాని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి టేకుమట్ల మండలంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేస్తే టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సౌకర్యం వంతంగా ఉంటుందని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంబాల అశ్వథామ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ బాస్కెట్ బాల్

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అకిరానంద్..



**విజేత:జయశంకర్ భూ పాల పల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం లోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పసరగొండ స్వామి, సుమలత కుమారుడు పసరగొండ అఖిరానంద్ ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అంబేద్కర్ స్టేడియం లో జిల్లా యువజన క్రీడా , బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు, ఈ క్రమంలో అఖిరానంద్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్టు అసోసియేషన్ బాధ్యులు అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రావు ప్రధాన కార్యదర్శి సంగి చరత్, కోశాధికారి సౌదరి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి పాడుగుల శివకుమార్, జిల్లా యువజన క్రీడాల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ నెల 20నుండి 23వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలు నిజామాబాదు లో జరుగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్యేశించి ఆఖిరానంద్ మాట్లాడుతూ.. నన్ను క్రీడాలో ప్రోత్సహించిన పాడుగుల శివకుమార్ కి , సాయికుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వనపర్తి జిల్లాలో 108 సిబ్బంది వినూత్న కార్యక్రమం



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** సమాజానికి అత్యవసర వైద్య సేవలు అందిస్తూ వేలాది ప్రాణాలను కాపాడుతున్న జీవీకే ఈఎంఆర్ఐ 108 ఉ 102 అంబులెన్స్ సేవలు, ఇప్పుడు పర్యావరణ పరిరక్షణలోనూ తమ సామాజిక బాధ్యతను చాటుకున్నాయి. వనపర్తి జిల్లా మేనేజర్ శ్రీ మెహబూబ్ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించబడింది. వనపర్తి లోని స్థానిక ఎం సి హెచ్ హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 108, 102, 1962 మరియు ఎఫ్ ఎస్ హెచ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పచ్చదనాన్ని పెంపొందించేందుకు సంకల్పబద్ధంగా ముందుకు వచ్చారు. సి ఎస్ ఆర్ ఎం ఓ డా. రెడ్డి కుమారి , సి ఎస్ హెచ్ ఎం డా. బంగారయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు శుద్ధ గాలి, ఆరోగ్యకరమైన జీవనం, సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుందని వారు పేర్కొన్నారు. "ప్రాణాలను కాపాడటం మా కర్తవ్యం… ప్రకృతిని కాపాడటం మా బాధ్యత" అనే నినాదంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్

## కౌన్సిలర్ రజిని చందర్ రాజీనామా

ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆరోపణలు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ చీర్ల రజిని చందర్ పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. "టికెట్ ఇచ్చినప్పుడే చైర్మన్ అవకాశం ఇస్తేనే పోటీ చేస్తామని చెప్పాము, కానీ మమ్మల్ని మోసం చేశారు" అని రజిని చందర్ వ్యాఖ్యానించారు. మాది మూడు తరాలుగా కాంగ్రెస్ కుటుంబం, మా నమ్మకాన్ని పార్టీ వమ్ము చేసిందని తెలిపారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన రజిని చందర్, ఇప్పుడు పార్టీకి రాజీనామా చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

# నూతన మున్సిపల్ కౌన్సిలర్ లను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర నూతన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచి గెలుపొందిన 1వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి నల్లమద్ది మాధవి యుగంధర్ రెడ్డి గారు, 9వ వార్డు కౌన్సిలర్ హెచ్. పాండు గారు, 11 వ వార్డు కౌన్సిలర్ వడ్డె రాధా కొండల్ గార్లను పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు వాటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు. మాట్లాడుతూ ముందుగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎల్లప్పుడూ ప్రజల కొరకు కొట్లాడే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ తరపున గెలుపొందిన కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో మొదటి నుండే కాంగ్రెస్ తన కపట బుద్ది చూపిస్తూ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లను ప్రలోభాలకు గురి చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు 12 వ వార్డు కౌన్సిలర్ మినహా మిగతా బీఆర్ఎస్ కౌన్సిలర్ లు లొంగలేదు. ఆ ఒక్కరు కూడా బీఆర్ఎస్ పార్టీ బీ - ఫామ్ తో గెలిచి స్వలాభం కొరకు కాంగ్రెస్ వంచన చేరారన్నారు. ఉద్యమ కాలం నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గా మరియు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా అలాగే ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డ్ కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు తన నీచబుద్ది చూపించారన్నారు. తనను నమ్మి ఓటు వేసిన ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు..ఇలాంటి నాయకులకు భవిష్యత్ లో ప్రజలే బుద్ది చెప్తారన్నారు. ప్రజాపాలన పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ను దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజల తరపున వారి సమస్యలకు అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తూనే ఉంటామని ఈ సందర్భంగహెచ్చరించారు.లి బీఆర్ఎస్ తరపున 12 వార్డుల్లో ప్రత్యార్థులకు గట్టి పోటీనిచ్చి స్వల్ప తేడాతో ఓటమిపాలైన కౌన్సిలర్ అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎవరు నిరాశ చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ కోసం ఈ మున్సిపల్ ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్క నాయకునికి మరియు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్నూరు బాల్ రాజు, కొండా భాస్కర్ రెడ్డి, చల్మా రెడ్డి, ఉస్కిల వెంకట్రాములు, సత్యం సాగర్, రాం దాస్, రంజిత్ గౌడ్, కొండా రెడ్డి, మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిరాజ్, హస్సోద్దీన్, కిరణ్, వెంకట్రాములు, శ్రీను మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డాక్టర్ కృష్ణకుమారి మేడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపాల్పేట గారి ఆధ్వర్యంలో అనంతపురం గ్రామంలో డయాబెటిక్ రెటినో పతి క్యాంపు నిర్వహించడం జరిగినది

**విజేత ఏదుల :** డయాబెటిక్ రెటినోపతి గురించి మేడంగారు వివరిస్తూ అసలు ఈ డయాబెటిక్ రెటినోపతి అంటే మధుమేహం వల్ల వచ్చే కంటి సమస్య దీనిలో అధిక రక్త చక్కెర స్థాయిలు కంటిలోని రెటీనా రక్తనాళాలను దెబ్బతీస్తాయి లీకేజీలు లేదా రక్తస్రావానికి దారితీస్తాయి దీని వలన దృష్టి మసకబారడం చూపు తగ్గడం వంటివి కలిగిస్తుంది దీనికి చికిత్సలో రక్తంలో చక్కెరస్థాయిలు మరియు బీపీ నియంత్రణ, క్రమం తప్పని కంటి పరీక్షలు, అవసరమైతే లేజర్ థెరపీ లేదా శస్త్రచికిత్స ఉంటాయి.

**కారణాలు**

రక్తంలో చక్కెర దీర్ఘకాలంగా రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల రెటీనాలోని చిన్న రక్తనాళాలు దెబ్బతింటాయి

రక్తనాళాల లీకేజీ దెబ్బతిన్న రక్తనాళాల నుండి ద్రవాలు మరియు రక్తం కారడం మొదలవుతుంది

కొత్త రక్తనాళాల పెరుగుదల సరిగా పనిచేయని కొత్త రక్తనాళాలు పెరిగి, సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి.

**లక్షణాలు**

మసకబారిన దృష్టి బ్లర్డ్ విజన్

చూపులో మచ్చలు లేదా నల్లటి చుక్కలు కనిపించడం ఫ్లోయాటర్స్



రాత్రిపూట దృష్టి తగ్గడం

చూపు అకస్మాత్తుగా కోల్పోవడం

నివారణ చికిత్స

రక్తంలో చక్కెరస్థాయి నియంత్రణ ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం చాలా ముఖ్యం

**రెగ్యులర్ కంటి పరీక్షలు:** మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి, ఎందుకంటే ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవచ్చు.

**రక్తపోటు అధిక కొలెస్ట్రాల్ నియంత్రణ:** బీపీ, అదుపులో ఉంచుకోవడం రెటీనాకు నష్టం జరగకుండా నిరోధిస్తుంది.

**చికిత్సలు:** అవసరమైతే, లేజర్ థెరపీ అసాధారణ రక్తనాళాలను నాశనం చేయడానికి, ఇంజెక్షన్లు, లేదా విట్రెక్టమీ వంటి శస్త్రచికిత్సలు



చేయించుకోవాలి.

**ముఖ్య గమనిక:** మధుమేహం ఉన్నవారు కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా దృష్టిని కాపాడుకోవచ్చు. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవి ఎం ల్ హెచ్ పి పార్వతి ఆప్ తో మెట్రిస్ట్ , వెంకటమ్మ సూపర్వైజర్, పాలమూరు మధుబాబు మరియు జ్ఞానేశ్వర్ హెల్త్ అసిస్టెంట్స్ గ్రామ సర్పంచ్ సతర్ల లక్ష్మి సుల్తాన్ నాయుడు మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు జరిగిన డయాబెటిక్ రెటినోపతి స్క్రీనింగ్ 38. గ్లోకోమా కేసు 1. కేటరాక్ట్ 13. డయాబెటిక్ రెటినోపతి ఇద్దరిని గుర్తించడం జరిగినది ఈ గుర్తించిన కేసులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగినది

# సమస్యల సుడిగుండంలో విద్యావ్యవస్థ




విద్యార్థుల సమస్యలపై ఎఐఎస్ఎఫ్ సమరశీల ఉద్యమాలు

ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్

మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ

**విజేత, హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** దేశంలో, రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, విద్యార్థులు మత రాజకీయాలను తరిమి కొట్టాలని, విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని, ఫిబ్రవరి 18 నుండి 20 వరకు, మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే) విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. భారత దేశంలో 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరంతర విద్యార్థుల పక్షాన నిలుస్తూ ఉద్యమాలు చేస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యార్థుల తరగతి గదుల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ విద్యార్థులను రాజకీయంగా ఓట్ల కొరకు వాడుకుంటున్నారని, తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్న తెలంగాణ విద్యార్థులకు కేంద్రం నుండి తీసుకు వచ్చిందేమీ లేదని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయం వారి పాలనలోనే అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటీకరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చిన కూడా ఇంత వరకు విద్యా శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదని, జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ 9,300 కోట్ల రూపాయలు బకాయిల విడుదల విషయంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు ఇంత వరకు చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ తరుణంలో ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో నిజామాబాదు జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలకు దిశానిర్దేశం చేసే విధంగా ఈ మహాసభలు నిలవనున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి, పోరాటాలకు సన్నద్ధమవ్వడానికి, రాష్ట్రంలో పెరుగుతున్న ఫీజులు, పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు, నిరుద్యోగ సమస్య, హాస్టల్ సౌకర్యాల లోపాలు, ప్రభుత్వ విద్యాసంస్థల నిర్లక్ష్యం వంటి అంశాలపై మహాసభల్లో సమగ్ర చర్చ జరగనుందని, అదేవిధంగా విద్యను కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాట కార్యాచరణను రూపొందించేందుకు, రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 750 మంది విద్యార్థి ప్రతి నిధులు హాజరు కానున్నారని, మహాసభల విజయవంతానికి విద్యార్థి లోకం కృషి చేయాలని ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ కుమార్, జిల్లా నాయకులు మేకల అభిరామ్, మాదరపు శ్రేయాస్, పోలబోయిన కార్తీక్, ఒగ్గు సాయికుమార్, ఇనుగాల రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన అమ్మానాన్న పిల్లల చారిటబుల్ ట్రస్ట్

ట్రస్ట్ ఆధ్వర్యంలో రామాలయానికి 1,0116,రూపాయలు.

శ్రీరంగపురం ప్రాథమిక పాఠశాలకు 10,000 అందజేత..

మండలంలోని పదవ తరగతి

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ.

వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ.

సొంత ప్రజలకు సేవ చేయడం

నా అదృష్టం. చైర్మన్ జాడి మాధవరావు.

**విజేత, పినపాక :** మహాశివరాత్రి పర్వదినాన కరకగూడెం మండలంలో అమ్మ నాన్న పిల్లలు చారిటబుల్ ట్రస్ట్ తమ కార్యకర్తలను ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు తమతల్లి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా అనంతరం గ్రామపంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న రామాలయానికి లక్ష నూట పదహారు రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం శ్రీరంగపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు పాఠశాల అవసరాల నిమిత్తం పదివేల రూపాయలు అందజేశారు. తదనంతరం మండల పరిధిలోని పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న




విద్యార్థులకు పరీక్ష సామాగ్రి నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం తాటి గూడెం గ్రామపంచాయతీలో వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేసి ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ జాడి మాధవరావు మాట్లాడుతూ. తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమను ఉన్నత చదువులు చదివించడంతో మేము ఈ స్థాయిలో ఉండి మరల సొంత మండలానికి సేవ చేసే అదృష్టం దక్కడం తమకంతగానో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా అమ్మానాన్న పిల్లలు ట్రస్టు పనిచేస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ప్రోత్సహించే విధంగా 10వ తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను గుర్తించి వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ట్రస్టు ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు మండలంలో ట్రస్ట్ సమితి సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని వారి ద్వారా సమాచారం అందిస్తే తక్షణమే సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. తదనంతరం అనంతారం రామాలయ కమిటీ సభ్యులను శాలవతో సత్కరించారు. ట్రస్ట్ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి ఆలయ అభివృద్ధిలో ట్రస్టు భాగస్వామ్యం కావడం పట్ల వారు ఆనంద వ్యక్తం చేశారు. ట్రస్టు సేవలను ఉపయోగించుకుంటూ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు పూజా మాధవ్, కార్యదర్శి జాడి దేవేంద్ర వరప్రసాద్, ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రామనాథం, జాడి కోటేశ్వరరావు, మండల కమిటీ నాయకులు రామంటెంకి పూర్ణచంద్రావు,సతీష్ దినేష్,దుర్గం ప్రేమ్ జాడి విజయ్, యువకులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ సి ఐ సి ఐ ప్రూడెన్షియల్ లో జీవిత బీమా తో పాటు అనేక పొదుపు పథకాలు

## సీనియర్ మేనేజర్ కిషోర్ బాబు



**విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** ఐ సి ఐ సి ఐ ప్రూడెనిషియల్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ లో బీమా పథకం తో పాటు అనేక రకాల పొదుపు పథకాలు కూడా ఉన్నాయని ఏ ఎస్ రావు నగర్ ఐ సి ఐ సి ఐ ప్రూడెనిషియల్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ బైసాని కిషోర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘశీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘశీ, వ్యవస్థాపక అధ్యక్షులు అయిన గుండం మోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు బెల్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అంకం జగదీశ్వర్ లు ఐ సి ఐ సి ఐ ప్రూడేన్సియల్ ఇన్సూరెన్స్ లో గల వివిధ రకాల పథకాలనుఅడిగితెలుసుకున్నారు. జీవిత భీమాతోపాటు, అనేక రకాలైన పొదుపు పథకాలు, రెగ్యులర్ ఆదాయ పథకాలు, ఏక మొత్తము లబ్ది పథకాల గురించి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ బైసాని కిషోర్ బాబు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ సి ఐ సి ఐ ప్రూడెన్షియల్ ఇన్సూరెన్స్ సూపర్ సీనియర్ డిస్ట్రిబ్యూషన్ లీడర్ రామ్మోహన్ రాజు, సీనియర్ ఫైనాన్సియల్ అడ్వైజర్ ఎన్ ఆర్ ఐ కొత్తూరు శ్రీదేవి, సీనియర్ ఫైనాన్సియల్ అడ్వైజర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపల్ లో హస్తం జెండా ఎగిరింది

చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే.





**విజేత దేవరకద్ర :** నూతన దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ హస్తం జెండా ఎగిరిందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, భూత్పూర్ , కొత్తకోట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను. దక్కించుకుందన్నారు. వచ్చే ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటున్నారు. బిజెపి బీఆర్ఎస్, పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటుం...

# అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి




**విజేత కృష్ణ :** కృష్ణా మండలంలోని గురుజాల్ గ్రామం నుండి ఆలంపల్లి కల్వల్ వరకు 35 ట్రిప్ల ఇసుకకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అదనంగా ఆలంపల్లి ప్రాంతంలో ఇసుకను డంప్ చేసి అక్కడి నుండి కర్ణాటక కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అడ్డుకోవాలని కోరుతూ తహసీల్దార్ మండల కార్యాలయంలో శ్రీనివాస్ గారికి వినతి పత్రం సమర్పించారు అలాగే రాత్రి సమయంలో నంబర్ ప్లేట్ లేకుండా విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్న లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ అశ్విని మహేష్ సర్పంచ్ హిందూపూర్ శివప్ప, ఆంజనేయులు, భీమ్, అనిల్ కుమార్ ఆలంపల్లి, సంతోష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపల్ చైర్మన్ గా చింతనిప్పుల చంద్రకళ

సీనియార్టీకి గౌరవం. మంత్రి సీతక్క నిర్ణయంతో పీఠంపైకి చంద్రకళ

30 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి లభించిన అరుదైన గుర్తింపు .

వైస్ చైర్మన్ గా ఆసియా షహీన్ ప్రమాణ స్వీకారం .



**విజేత ములుగు ప్రతినిధి:** మునిసిపల్ రాజకీయాల్లో రోజుల తరబడి కొనసాగిన ఉత్కంఠంకు ఎట్టికేళ్లకు తెర పడింది తీవ్ర పోటీ అంతర్గత చర్చలు సమీకరణల మధ్య చింత నిప్పుల చంద్రకళ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు పార్టీలో పలువురు ఆశావాహులు పోటీల్లో ఉన్నప్పటికీ చివరకు సీనియార్టీ అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ చంద్రకళను చైర్మన్ పీఠానికి ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది చైర్మన్ పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్న వాదన ఒకవైపు ఉండగా పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కృషిచేసిన సీనియర్ నాయకుడికి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయంతో మరోవైపు బలంగా వినిపించింది ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క కీలకంగా వ్యవహరించింది సీనియార్టీ బట్టి పార్టీకి చేసిన సేవలను పరిగణంలోకి తీసుకుని చంద్రకళ పేరును ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**వైస్ చైర్మన్ గా ఆసియా షహీన్.**

చైర్మన్ ఎన్నిక అనంతరం జరిగిన ప్రక్రియలో ఆసియా షహీనా మునిసిపల్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ వైస్ చైర్మన్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు.

# ఇస్సిపెట గ్రామంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన నాగూర్ల..



**విజేత:జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సీపెట గ్రామం లో వివిధ కారణాలతో చనిపోయిన ఎన్నింటి రాజేశ్వరరావు, మల్యాల రాజేశ్వరరావు, కుటుంబాలను వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ , తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం మృతుల మరణాలకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మొగుళ్లపల్లి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు చదువు అన్నా రెడ్డి, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, పర్లపల్లి సర్పంచ్( మాజీ జెడ్పిటిసి ) జోరుక సదయ్య, మాజీ ఎంపిటిసి పిన్నింటి వెంకట్రావు , బి ఆర్ఎస్ పార్టీ నాయకులు లింగంపల్లి బాపూరావు, పాత ఇస్సిపెట ఉపసర్పంచ్ నేర్పటి శ్రీనివాస్, జయపాల్,జన్ని కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా లక్ష్మీ రాజు యాదవ్

**విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** నర్సాపూర్ పురపాలిక కొలువుదిరింది. సోమవారం మున్సిపల్ చైర్మన్ గా లక్ష్మీ రాజు యాదవ్ నియామకం కాగా వైస్ చైర్మన్ గా వనముల బుచ్చేష్ యాదవ్ ఎన్నికయ్యారు. అందరూ ఈ ఎన్నికల్లో పోటీ బిఆర్ఎస్, బిజెపిల మధ్య ఉంటుందని అనుకోగా కాంగ్రెస్ పార్టీ పాగా వేయడం విశేషం. చైర్మన్ గా లక్ష్మీ రాజు యాదవ్, వైస్ చైర్మన్ గా బుచ్చేష్ యాదవ్ ఎన్నిక కాగా అటు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# అభివృద్ధి,సంక్షేమం,ప్రజల అచంచల విశ్వాసం!?మున్సిపల్ తీర్పుతో విపక్షాల నోళ్లు మూత







### మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్'.ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం!

### మధిర మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి.

**విజేత ఖమ్మం :** "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయమాట్లాడారు. "కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ?గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ.. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ?తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

**ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికి మున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్యూర్ - క్యూర్ - రేర్" (ప్యూర్ - క్యూర్ - రే ర్ ) విధానంతో ముందుకు సాగుతున్నారు. ?మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ - క్యూర్ - రేర్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతనంగా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగర మేయర్ గా కూరగాయల ఉమారాణి







### డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ ఎన్నిక

### సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు

### పశాంతంగా నిజామాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర మేయర్ గా కూరగాయల ఉమారాణి, డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. నిజామాబాద్ జిల్లాలోని నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ నగరపాలక సంస్థ సమావేశానికి నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, బోధన్, ఆర్మూర్ లలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, భీంగల్ లో జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్ పీ.ఓగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎం.పీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు హాజరై మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎన్నిక ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా 49వ డివిజన్ నుండి ఎన్నికైన కూరగాయల ఉమారాణి పేరును ఆ పార్టీకి చెందిన సభ్యుడు అగ్గు బోజన్న ప్రతిపాదించగా, అబుద్ బిన్ అథర్ బలపర్చారు. అలాగే భారతీయ జనతా పార్టీ మేయర్ అభ్యర్థిగా జి.స్రవంతి రెడ్డి పేరును వీరమాచినేని ప్రమోద్ కుమార్ ప్రతిపాదించగా ఎర్రం సుధీర్ బలపర్చారు. డిప్యూటీ మేయర్ పదవి కోసం ఎ.ఐ.ఎం.ఐ.ఎం తరపున సల్మా తహసీన్, బీజేపి అభ్యర్థిగా బంటు రాము పోటీ పడ్డారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. నగర పాలక సంస్థలో మొత్తం 60 కార్పొరేటర్ లతో పాటు నిజామాబాద్ ఎం.పీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధనపాల్ సూర్యనారాయణ, పి.రాకేశ్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో హోదాలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. మొత్తం 65 మంది సభ్యులకు గాను 34 మంది సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థిని కూరగాయల ఉమారాణిని మేయర్ గా, ఎఐఎంఐఎం అభ్యర్థిని సల్మా తహసీన్ ను డిప్యూటీ మేయర్ గా మద్దతు తెలిపారు. బీజేపీ అభ్యర్థులుగా పోటీ పడిన జి.స్రవంతి రెడ్డి,బంటు రాములకు 31 మంది మద్దతు లభించింది. దీంతో నిజామాబాద్ నగర మేయర్ గా ఉమారాణి,డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ లు ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు.ఇదే తరహాలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ గా తూము పద్మాశరత్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ గా ఇలియాస్ అలీని,ఆర్మూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా లహరి స్వామి,వైస్ చైర్ పర్సన్ గా కాటిపల్లి వెంకట్ రెడ్డిని,భీంగల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా బి.నాగమణి స్వామి,వైస్ చైర్ పర్సన్ గా లతలను ఎన్నుకున్నారు. మేయర్/డిప్యూటీ మేయర్,చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి,ఏ.సీ.పీ ప్రకాష్ ఇతర పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

# మున్సిపాలిటీ పై రాళ్ళ దాడి



### నేటి ఉదయం 11 గంటలకు వాయిదా పడ్డ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక.

### రేపు కూడా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగేనా....?.







**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియ రసవత్తరంగా మారింది. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ముందు నుంచే పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఆకుల యాదగిరి కనిపించడం లేదని ఆకుల యాదగిరి సతీమణి, కుమారుడు కుటుంబ సభ్యులు కౌన్సిల్లోకి దూసుకు వచ్చారు. పోడియం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ ఆకుల యాదగిరిని రప్పించాలని అప్పటి వరకు ఎన్నిక ఆపాలని నినాదాలు చేశారు. భారీ పోలీసు బందోబస్తు కొనసాగుతున్న ఆకుల యాదగిరి కుటుంబ సభ్యులు కౌన్సిల్ లోకి వచ్చి ఆందోళన చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పోలీసులు ఆందోళనకారులను బయటకు తీసుకువచ్చారు. ఆర్డీఓ అధికారితో ప్రత్యేకంగా మాట్లాడించారు. కాంగ్రెస్ సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు ఆకుల యాగిరిని సమావేశానికి రప్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు ఒక్కసారిగా ఆ పొడియాన్ని చుట్టుపెట్టారు. అప్పటి వరకు సమావేశాన్ని వాయిదా వేయాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు కప్పరి స్రవంతి, ఇందూరు శ్రీనివాస్, నీలంబాను రాందాసు తదితర సభ్యులు ఒక్కసారిగా ఎన్నికల అధికారి అనంతరెడ్డిని చుట్టుముట్టారు. దీంతో మధ్యాహ్నం ఒంటిగంట వరకు సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. మరోవైపు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంపై రాళ్ల దాడులు ఆయా పార్టీల మద్దతుదారులు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళకారులను చెదరగొట్టారు. భారీగా మోహరించిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మున్సిపల్ సమావేశానికి ఆకుల యాదగిరి మినహా ఎక్స్ అఫీషియ సభ్యులుతో కలుపుకొని 24 మంది హాజరయ్యారు. వీరిలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కొన్ని ప్రవీణ్ కుమార్, జేర్కోని మమతా రాజు కేకుల సుదర్శన్ రెడ్డి, కొంద్రు శ్రీలత రాంబాబు, కొండిగారి త్రిలోక్, క్యామ శంకర్, అల్వాల జ్యోతి వెంకట రెడ్డి, మడుపు లక్ష్మమ్మ, మంద జయ, చిలకల బుగ్గరాములు, నీలం శ్వేత, గూడూరి గిరీష్ హాజరుకాగా స్వతంత్ర అభ్యర్థి దాసరి మురళీకృష్ణ వీరి వెంట ఉన్నాను. ఇక బిజెపి మొదటి వార్డ్ అభ్యర్థి ముత్యాల శ్యామల భాస్కర్ బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నారు. ఇక కాంగ్రెస్ కౌన్సిలర్లను పరిశీలిస్తే..నీళ్ల భాను బాబు గౌడ్, మహమ్మద్ అమీనా బేగం, వి.రాందాస్, దారు రాఘవేందర్ రావు, దొంతరమోని అని భార్గవి రాజు, ఇందూరి శ్రీనివాస్, ఏదులా విజయలక్ష్మి వెంకట్ రెడ్డి, కప్పర స్రవంతి చందు హాజరు కాగా బిజెపి కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ వెన్నంటి ఉన్నారు. ఇబ్రహీంపట్నంలో కేవలం రెండు వార్డుల్లో విజయం సాధించిన బీజేపీ రెండుగా చీలిపోయింది. ఒకరు ముత్యాల శ్యామల భాస్కర్ టిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తుండగా.. 18వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన సిద్ధం భానుప్రియ మాత్రం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. దీంతో బీజేపీలో వర్గపోరు బయటపడింది. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కౌన్సిలర్ ఆకుల యాదగిరి వచ్చాకనే చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని పోడియం వద్దకు పలుమార్లు వచ్చి వాగ్వాదానికి దిగారని వాగ్వాదానికి దిగారని, గగ్గోలు పెట్టారని ఆర్డీఓ అనంతరెడ్డి అన్నారు. కౌన్సిలర్లు సృష్టించిన గందరగోళం వాళ్ళనే రెండుసార్లు వాయిదా వేసిన ఫలితం లేకపోయిందని అందుకే రేపటికి వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి ఆర్డీఓ అనంతరెడ్డి తెలిపారు.

# చనిపోయిన కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ పరామర్శ..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు, సీనియర్ నాయకులు ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకట్ రావు మామ దుగ్యాల చోక్కారావు, మరియు వారి బాబాయ్ పిన్నింటి రాజేశ్వర్ రావు, మరణించగా మృతుల చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించిన జయశంకర్ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మరియు పాత ఇస్సిపెట వాస్తవ్యులు జన్నే సదయ్య అనారోగ్యం తో బాధపడుతున్న వారిని పరామర్శించి,వారికి మనోధైర్యం చెప్పారు. వారి వెంట పర్లపల్లి సర్పంచ్ (మాజీ జెడ్పిటిసి) జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, పాత ఇస్సిపెట ఉప సర్పంచ్ నేర్పటి శ్రీనివాస్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక విరామం అనంతరం తిరిగి సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్పీ డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్నలతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 34 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని సూచించారు. కాగా, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆయా కార్యాలయాల పనితీరును, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళను సందర్శించి, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. బాలికల విద్యాలయాలు, హాస్టళ్ళలో విద్యార్థినుల భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించేలా తగు జాగ్రత్తలు సూచించాలన్నారు. ఎక్కడ కూడా భోజనం కలుషితం కాకుండా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యాల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తేవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన బాలబాలికలు తమ ప్రతిభను చాటి నిజామాబాద్ ప్రతిష్టను పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని దోమలగూడలో మంగళవారం నుండి క్రీడా పోటీలు నిర్వహిస్తుండగా, నిజామాబాద్ జిల్లా నుండి 35 మంది బాలబాలికలతో కూడిన బృందం ఈ పోటీల్లో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద నుండి చిన్నారులు బయలుదేరి వెళ్తున్న ప్రత్యేక బస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి జెండా ఊపి, చిన్నారులకు ఆల్ ది బెస్ట్ అని విషెస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్నారులను జాగ్రత్తగా తీసుకెళ్లాలని, క్రీడలు ముగిసిన అనంతరం తిరిగి జాగ్రత్తగా తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ అశోక్, భవిత కేంద్రాల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి చైర్మన్ పీఠం దక్కుతుందని అక్కస్తోనే ఈ డ్రామా

### బిఆర్ఎస్ పార్టీకి కూడా ఉన్నప్పటికీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఎందుకు ఆగింది.

### ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఎస్ పార్టీకి కోరం ఉన్నప్పటికిని కావాలని చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డాడు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా పడ్డంతో మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...నూటికి నూరు శాతం బిఆర్ఎస్ పార్టీ పూర్తి ఆదిక్యంతో ఉండి, చైర్మన్, వైస్ చైర్మన్ దక్కించుకుంటుందని జీర్ణించుకోలేక అక్కస్సుతోనే, ముమ్మాటికి అధికార పార్టీ చేస్తున్న తతంగం ఇది అని, దీనికి పోలీసులు, అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మొత్తం ఘటనపై పై అధికారులకు, ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామంటున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు భారీ ఉత్కంఠ నడుమ మున్సిపల్ కార్యాలయం నుండి బిఆర్ఎస్ కౌన్సిలర్లను పోలీసు బందోబస్తు తీసుకెళ్లారు.

# వెట్టి విమోచన వారోత్సవ ప్రచారం విజయవంతం

**విజేత దేవరపలి :** వెట్టి విమోచన కూటమి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 15 వరకు నిర్వహించిన వారంరోజుల అవగాహన ప్రచార కార్యక్రమం తూర్పు గోదావరి జిల్లాలో విజయవంతంగా ముగిసింది. బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబాలిషన్) చట్టం, 1976 అమలుకు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బాండెడ్ లేబర్ సిస్టమ్ అబాలిషన్ డే సందర్భంగా ప్రారంభమైన ఈ ప్రచారం బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన పెంపు, నిరోధక చర్యలు బలోపేతం మరియు అమలు వ్యవస్థల పటిష్టత లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో పోస్టర్ విడుదల, ప్రజా ర్యాలీలు, అవగాహన ప్రదర్శనలు, బానిస కార్మిక వ్యతిరేక జింగిల్స్‌తో ఆటో ప్రచారం, ప్రమాదానికి లోనైన ప్రాంతాల సందర్శనలు, గ్రామస్థాయి అవగాహన సమావేశాలు, శాఖల అధికారుల సెన్సిటైజేషన్ సమావేశాలు, పాఠశాల స్థాయి పోటీలు, యువత భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 23లు వ్యక్తిగత స్వేచ్ఛను హామీ ఇస్తున్నప్పటికీ బానిస కార్మిక వ్యవస్థ గోప్యంగా కొనసాగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సామాజిక దురాచార నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన జిల్లా పరిపాలన, వివిధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, సమాజ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవం, న్యాయం కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తామని వెట్టి విమోచన కూటమి జిల్లా కౌన్సిల్ కన్వీనర్ విజయనిర్మల పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీడీవో





**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం సోమవారం పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలితా దేవి, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న పూజ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహా అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ నాగరాజు, వినయ్,లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహా అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నపూజ సందర్భంగా గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మెదక్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

## ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పదవి దక్కించుకున్న కాంగ్రెస్





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** మెదక్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించింది. సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ముందుగా మొత్తం 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ ఎన్నిక నిర్వహించగా, 24వ వార్డు కౌన్సిలర్ కానుగు రాధికను కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా నిలిపింది. ఆమె పేరును 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించగా, 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు. చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్‌కు చెందిన 14 మంది కౌన్సిలర్లు, ఒక బీఎస్పీ కౌన్సిలర్‌తో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో బీజేపీ సభ్యులు గైర్హాజరుకావడంతో మొత్తం 30 మంది సభ్యుల్లో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి కానుగు రాధికకు లభించాయి. దీంతో ఆమెను మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ పార్టీ తరఫున 3వ వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితను అభ్యర్థిగా నిలిపారు. ఆమె పేరును కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు ప్రతిపాదించగా, బట్టి ఉదయ్‌కుమార్ బలపరిచారు. అయితే అవసరమైన మద్దతు లభించకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయారు. అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరాన్ని వీడారు. కోరం కొనసాగుతుండడంతో వైస్ చైర్మన్ ఎన్నికను అధికారులు చేపట్టారు. వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్‌ను అరుణార్థి వెంకటరమణ ప్రతిపాదించగా, తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు. ఇతరుల నుంచి వ్యతిరేకత లేకపోవడంతో దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్‌లను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో మెదక్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# జంట నగరాల జేసీఐ చాప్టర్ల ఆధ్వర్యంలో ఈపీఎస్ వర్క్‌షాప్ ఘన ముగింపు





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** జేసీఐ సికింద్రాబాద్ పారడైజ్ మరియు జేసీఐ హైదరాబాద్ కూకట్‌పల్లి చాప్టర్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ శిక్షణా కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో సికింద్రాబాద్‌లోని లయన్స్ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూట్ లో ఈ శిక్షణ శిబిరం నిర్వహించారు. జేసీఐ సికింద్రాబాద్ పారడైజ్ అధ్యక్షురాలు జేఎఫ్‌ఎం శిల్పా లింగ, జేసీఐ హైదరాబాద్ కూకట్‌పల్లి అధ్యక్షుడు జేసీ శ్రీకాంత్ దామెర నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జంట నగరాలకు చెందిన సుమారు 30 మంది సభ్యులు పాల్గొని పబ్లిక్ స్పీకింగ్‌కు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. ఈ శిక్షణలో భయం లేకుండా మాట్లాడటం, బాడీ లాంగ్వేజ్ ప్రాముఖ్యత, శ్రోతలను ఆకట్టుకునే విధంగా సందేశాన్ని అందించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిత్య జీవితంలోనూ, వృత్తిపరంగానూ రాణించడానికి అవసరమైన ప్రసంగ కళ, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై నిపుణులు మార్గనిర్దేశం చేశారు. శిక్షణ పొందిన సభ్యులు తమలో స్పష్టమైన మార్పు వచ్చిందని, ఇటువంటి కార్యక్రమాలు కెరీర్‌కు ఎంతో దోహదపడతాయని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు చాప్టర్ అధ్యక్షులు తెలిపారు.

# విదేశీ విద్యపై తగ్గుతున్న మోజు

(సిహెచ్.ప్రతాప్)

భారతీయ ఉన్నత విద్యా రంగంలో ప్రస్తుతం ఒక అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది. గత కొన్ని దశాబ్దాలుగా విదేశీ విద్యపై ఉన్న మక్కువ క్రమంగా తగ్గుముఖం పడుతోందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం గత రెండు సంవత్సరాలలో విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య సుమారు ముప్పై ఒక్క శాతం మేర క్షీణించింది. 2023 సంవత్సరంలో దాదాపు తొమ్మిది లక్షల ఎనిమిది వేల మంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం పరాయి దేశాలకు వెళ్లగా, 2024 నాటికి ఆ సంఖ్య ఏడు లక్షల డెబ్బై వేలకు చేరుకుంది. 2025లో ఈ గణాంకాలు మరింతగా పడిపోయి ఆరు లక్షల ఇరవై ఆరు వేలకే పరిమితం కావడం గమనార్హం. ఈ గణనీయమైన మార్పు వెనుక అనేక సామాజిక, ఆర్థిక పరమైన కారణాలు దాగి ఉన్నాయి. విదేశీ విద్య అనేది కేవలం జ్ఞాన సముపార్జనకే కాకుండా ఒక హోదాగా భావించే రోజులు క్రమంగా మారుతున్నాయి. ప్రస్తుత తరం యువత వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకుంటూ తమ నిర్ణయాలను మార్చుకుంటున్నారు. ఒకప్పుడు విదేశీ విద్య అనేది యువతకు ఒక గొప్ప ఆకర్షణగా ఉండేది. మెరుగైన విద్యా ప్రమాణాలు, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, ఉపాధి అవకాశాలు వంటివి విద్యార్థులను ఆకర్షించేవి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కెనడా, బ్రిటన్ వంటి ప్రముఖ దేశాలు తమ ప్రవేశ అనుమతి నిబంధనలను అత్యంత కఠినతరం చేశాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యులను వెంట తీసుకువెళ్లే సదుపాయాలను నిలిపివేయడం, చదువు పూర్తయిన తర్వాత అక్కడ నివసించే కాలపరిమితిని తగ్గించడం వంటి నిర్ణయాలు భారతీయ విద్యార్థులను నిరుత్సాహపరుస్తున్నాయి. దీనికి తోడు విదేశీ విద్యా సంస్థల రుసుములు గతంతో పోలిస్తే భారీగా పెరగడం, విద్యా రుణాల వడ్డీ రేట్లు అధికం కావడం, అంతర్జాతీయ విపణిలో రూపాయి విలువ తగ్గడం వల్ల విదేశీ ద్రవ్యంతో పోలిస్తే అయ్యే వ్యయం మోయలేని భారంగా మారుతోంది. కొన్ని దేశాలలో చోటుచేసుకుంటున్న అవాంఛనీయ సంఘటనలు, జాతి వివక్షతకు సంబంధించిన ఆందోళనలు, భద్రతా పరమైన సమస్యలు కూడా తల్లిదండ్రులను, విద్యార్థులను పునరాలోచనలో పడేస్తున్నాయి. కేవలం డిగ్రీ కోసం విదేశాలకు వెళ్లడం కంటే, స్వదేశంలోనే ఉండి అందుబాటులో ఉన్న వనరులతో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఉత్తమమనే అభిప్రాయం యువతలో బలంగా పెరుగుతోంది. భారతదేశంలో ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకతను ఈ గణాంకాలు గుర్తు చేస్తున్నాయి. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ముమ్మరంగా కృషి చేస్తోంది. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా నైపుణ్య ఆధారిత విద్యను అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన ఉన్నత విద్యను సరసమైన ధరకే అందుబాటులోకి తీసుకురావడం వల్ల సామాజిక సమానత్వం చేకూరుతుంది. పరిశోధనా కేంద్రాలను బలోపేతం చేయడం, విద్యాలయాల్లో అత్యాధునిక మౌలిక వసతులను కల్పించడం, అంతర్జాతీయ స్థాయిలో పాఠ్యప్రణాళికను రూపొందించడం వంటి చర్యల వల్ల దేశీయ విద్యా సంస్థలపై నమ్మకం క్రమంగా పెరుగుతోంది. విదేశీ విశ్వవిద్యాలయాల ప్రాంగణాలు కూడా భారత్‌లో తమ శాఖలను ఏర్పాటు కావడానికి మార్గం సుగమం కావడం వల్ల తక్కువ ఖర్చుతోనే ప్రపంచ స్థాయి విద్యను మన గడ్డపైనే పొందే వీలు కలుగుతోంది. ఇది విద్యార్థులకు భాషా పరమైన, సాంస్కృతిక పరమైన ఇబ్బందులు లేకుండా చేస్తుంది. స్వదేశంలోనే మెరుగైన విద్య లభించడం వల్ల అనేక సామాజిక ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, మహిళలకు, గ్రామీణ ప్రాంత యువతకు సమానమైన అవకాశాలు దొరుకుతాయి. విదేశాలకు వెళ్లే భారీ వ్యయం తగ్గడం వల్ల మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తప్పుతుంది. అత్యంత ప్రతిభావంతులైన యువత ఇతర దేశాలకు వలస వెళ్లకుండా దేశీయ అవసరాలకు తోడ్పడటం వల్ల దేశాభివృద్ధి వేగవంతం అవుతుంది. మేధో వలస నివారించబడి, దేశీయంగా పరిశోధనలు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు పెరగడానికి ఇది ఒక గొప్ప అవకాశంగా మారుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడమే కాకుండా, విదేశీ మారక ద్రవ్యం భారీగా పొదుపు కావడానికి కూడా సహకరిస్తుంది. మన దేశంలోని మేధాసంపత్తి దేశాభివృద్ధికి ఉపయోగపడటం వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ అగ్రగామిగా ఎదగడానికి దోహదపడుతుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గడం అనేది కేవలం ఒక సంఖ్యకు పరిమితమైన అంశం కాదు. ఇది భారత విద్యా వ్యవస్థలో వస్తున్న ఒక లోతైన, వ్యవస్థీకృత మార్పుకు స్పష్టమైన సంకేతం. దేశంలోని ఉన్నత విద్యను మరింత శక్తివంతంగా పునర్నిర్మించడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా సిద్ధం చేయడం నేటి తక్షణ కర్తవ్యం. విద్యా విధాన రూపకర్తలు ఈ మార్పును గమనించి, నాణ్యమైన విద్యను అందరికీ సమర్థవంతంగా చేరువ చేయడం ద్వారా సుస్థిరమైన భవిష్యత్తుకు బలమైన బాటలు వేయవలసి ఉంటుంది. విద్యార్థుల అవసరాలను ముందుగానే గుర్తించి, వారి నైపుణ్యాలను దేశ ప్రయోజనాల కోసం సమగ్రంగా వినియోగించుకున్నప్పుడే భారతదేశం విద్యా రంగంలో విశ్వగురువుగా వెలుగొందుతుంది. ప్రతిభకు పట్టం కట్టే వాతావరణం దేశంలోనే ఉన్నప్పుడు విద్యార్థులు విదేశాల వైపు చూడాల్సిన అవసరం ఉండదు.

# వనపర్తి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ శుభసూచకం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి నాయకత్వంలో విజయకేతనం

**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీల్లో విజయం సాధించింది. ఎమ్మెల్యే మేఘారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలిచి, జిల్లా రాజకీయాల్లో కొత్త ధోరణికి నాంది పలికింది. వనపర్తి, పెబ్బేరు, ఆత్మకూర్, అమరచింత, కొత్తకోట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ విజయానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి, ప్రజాసేవకు, అభివృద్ధికి ప్రాధాన్యతా ఇవ్వడం ముఖ్య కారణం.

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి: కాంగ్రెస్ పార్టీ విజయానికి సూత్రధారి

**వనపర్తి:** వనపర్తి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీల్లో విజయం సాధించింది. ఈ విజయానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి, ప్రజాసేవకు, అభివృద్ధికి ప్రాధాన్యతా ఇవ్వడం ముఖ్య కారణం. మేఘారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేరు మున్సిపాలిటీల్లో విజయం సాధించింది. ఈ విజయం ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజాసేవకు, అభివృద్ధికి ప్రాధాన్యతా ఇవ్వడం, ప్రజలకు అందుబాటులో ఉండటం వల్ల సాధ్యమైంది. "వనపర్తి జిల్లా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా స్పందిస్తుంది" అని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. "ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను



పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది" అని తెలిపారు. మేఘారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లాల్లో అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తోంది. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజాసేవకు, అభివృద్ధికి ప్రాధాన్యతా ఇవ్వడం, ప్రజలకు అందుబాటులో ఉండటం వల్ల వనపర్తి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. .వనపర్తి జిల్లా మున్సిపల్ చైర్మన్/వైస్ చైర్మన్/పార్టీల వివరాలు

1. మున్సిపాలిటీ . వనపర్తి
చైర్ పర్సన్ :మిడిదొడ్డి మాధవి(కాంగ్రెస్)
వైస్ చైర్మన్ : మధుసుదన్ గౌడ్(కాంగ్రెస్)
2.మున్సిపాలిటీ .. పెబ్బేరు
చైర్మన్: అక్కి శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్)
వైస్ చైర్మెన్:సుమిత్ర(కాంగ్రెస్)
3.మున్సిపాలిటీ.. ఆత్మకూర్
చైర్ పర్సన్ – నాగమణి (కాంగ్రెస్)
వైస్ ఛైర్మెన్– నల్లగొండ శ్రీను (కాంగ్రెస్)
4.మున్సిపాలిటీ–అమరచింత
చైర్ పర్సన్– జింక సువర్ణ (కాంగ్రెస్)
వైస్ చైర్ పర్సన్ –జీ.రాధ (కాంగ్రెస్)
5 మున్సిపాలిటీ.. కొత్తకోట
చైర్మన్... జింక సువర్ణ (కాంగ్రెస్)
వైస్ చైర్మన్... జి రాధ (కాంగ్రెస్)

# వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గడ్డం అనన్య, వైస్ చైర్మన్ గా అర్ధ సుధాకర్ రెడ్డి









## ప్రశాంతంగా వికారాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసిన వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిశా యి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ మున్సిపల్ సమావేశానికి అదనపు కలెక్టర్ సుధీర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, కొడంగల్ మున్సిపాలిటీకి అదనపు కలెక్టర్ రాజేశ్వరి,తాండూర్ మున్సిపాలిటీ కి డి ఆర్ ఓ మంగీ లాల్, పరిగి మున్సిపాలిటీ కి ఆర్ డి ఓ వాసు చంద్ర బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అనన్య ను బలపర్చారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఇదే తరహాలో కొడంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్ ఎం ప్రశాంత్ కుమార్,వైస్ చైర్ పర్సన్ గా మూడవత్ శంకర్,, పరిగి లో మున్సిపల్ చైర్ పర్సన్ గా కుడుముల రజిత , వైస్ చైర్ పర్సన్ గా హనుమంతు, తాండూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ,వైస్ చైర్ పర్సన్ గా అబ్దుల్ రాజాక్ లను ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వికారాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

# ఏడుపాయల్లో వైభవంగా శకట భ్రమణోత్సవం - బండ్ల ఊరేగింపు











**విజేత,పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి జాతర ఉత్సవాలు రెండవ రోజైన సోమవారం శకట బ్రహ్మోత్సవం బండ్ల ఊరేగింపు అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. శకట భ్రమణోత్సవం ఎడ్ల బళ్ళ ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. లక్షలాది భక్తులు తిలకించడం తో ఏడుపాయల ప్రాంగణమంతా భక్తజనంతో పోటెత్తారు. ఎడ్ల బండ్ల ఊరేగింపు, శివసత్తులశిగాలు, పోతరాజుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏడుపాయలకు భారీ గా తరలివచ్చిన భక్త జనం మంజీరలో ని చెక్ డ్యాం, స్నానఘట్టాలు, శవరబాత్ ల వద్ద పుణ్య స్నానాలను భక్తులు ఆచరించి, భక్తిశ్రద్ధలతో వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. జాతరలో అతి ప్రధానమైన బండ్ల ఊరేగింపు రంగురంగుల చీరలు, వేప కొమ్మలతో అలంకరించిన ఎడ్ల బండ్లు, రంగురంగుల మెరుపు కాగితాలు, దేవతామూర్తుల పటాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన గుమ్మటాల బండ్ల ఊరేగింపులో లక్షలాది మంది భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గాదేవి అమ్మవారికి జై జై అంటూ భక్తులు కొండలు దద్దరిల్లేలా నినదించారు. జాతర రెండవ రోజు ఇక్కడ బండ్లు తిరిగే కార్యక్రమం ప్రధాన ఆకర్షణ. బండ్ల ఊరేగింపు ముందు శివసత్తుల పూనకంతో శిగాలుగుతుండగా శకట బ్రమనోత్సవం ప్రారంభమైంది. ఆనవాయితీ ప్రకారం మొట్టమొదటిగా పాపన్నపేట సంస్థానాధీశుల తరఫున పాపన్నపేట వారి బండి తిరుగగా, వెనుక వందలాది ఎడ్ల బండ్లు వాటిని అనుసరించాయి. మొదట తిరిగే పాపన్నపేట సంస్థానాధీశుల బండికి అడిషనల్ కలెక్టర్ నగేష్, ఏడుపాయల జాతర ప్రత్యేక అధికారి చంద్రశేఖర్,ఆలయ ఈఓ వీరేశం, డిఎస్పీ ప్రసన్నకుమార్, తహసీల్దార్ సతీష్ కుమార్,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,తదితర అధికారులు ఘన స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి ఏడుపాయల్లో బండ్లు తిప్పే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బండ్ల ముందు బైండ్ల వారి డప్పు మోతలకు అనుగుణంగా యువకులు, జోగిని భక్తులు నాట్యంచేస్తూ సర్వం మరచిన యువత దుర్గా దేవిని స్తుతిస్తూ, చిందులేస్తూ ,నాట్యం ,డ్యాన్స్ చేస్తున్న దృశ్యాలను లక్షలాది మంది భక్తులు చెట్లు, కొండలు, కోనలు, భవనాలు, వాహనాలు పైకి ఎక్కి పరవశించి పోయారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. శివసత్తులు బండ్ల ముందు శిగాలుగుతూ నృత్యాలు చేస్తూ ,బోనాలు తీసే మహిళలు అమ్మవారికి వివిధ కళాత్మక కార్యక్రమాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి. ఏడుపాయల భక్తులతో గుట్టలన్నీ నిండిపోయాయి .ఎటు చూసినా కిలోమీటర్ల మేర యాత్రికులు కనిపిస్తున్నారు. ఏడుపాయల చుట్టూ రాగాల కొండ, కోనలు, చిట్టడవి, మంజీరా నది పాయలు, మంజీర సెలయేరు వన దుర్గాదేవి అమ్మవారు ఏర్పాటు చేసుకున్న ప్రకృతి రమణీయ దృశ్యాలు భక్తుల మనస్సులను దోచుకున్నాయి . ఆలయ ప్రాంతమంతా పూర్తి జనారణ్యంగా మారిపోయింది. మిద్దెలు, మేడలు ,బంగళాలో ఉండే, పట్టణ ,గ్రామీణ ప్రాంతం వాసులకు కు మోదుగు తంగేడు వెదురు చలవ చాపలు కుటీర సౌధాలు మారాయి .ఏ చెట్టు, గుట్ట ఏ వాహనం వంక చూసి నా చుట్టూ జన సమూహమే. ఏడుపాయల మహానగరంగా తలపించింది. బండ్ల ఊరేగింపు సమయంలో జాతర ప్రాంగణంలో ఇసుక వేస్తే రాలనంత జనం కిటకిటలాడింది. వేలాది మంది బండ్ల ఊరేగింపును తిలకించారు.

## శాంతిభద్రతల దృశ్య మంగళవారానికి
# చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక వాయిదా

ఎన్నికల అధికారి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైనప్పటినుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కౌన్సిలర్ ఆకుల యాదగిరి వచ్చాకనే చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని పోడియం వద్దకు పలుమార్లు వచ్చి వాగ్వాదానికి దిగారని, గగ్గోలు పెట్టారని ఆర్డిఓ అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కౌన్సిలర్లు సృష్టించిన గందరగోళం వల్ల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ రెండుసార్లు వాయిదా వేసిన ఫలితం లేకపోయిందని అందుకే మున్సిపాలిటీ పై రాళ్ల దాడి దృశ్య, లా అండ్ అండ్ ఆర్డర్ ను కాపాడుట కొరకు ఈ ఎన్నికను మంగళవారం 11 గంటలకి వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి తెలిపారు.

## ఫీడర్ ఛానల్ లో పూడిక తీయుట కార్యక్రమం



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు, ఉప సర్పంచ్ గడ్డమీది పద్మ అంజయ్య, ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చే ఫీడర్ కెనాల్‌లో ఉన్న పూడికను జెసిపి ద్వారా తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ,రైతులకు నీటి సమస్యలు లేకుండా చూడడం మా ప్రధాన లక్ష్యంగా యాసంగి పంటలకు ఎలాంటి ఆటంకం లేకుండా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాము అని తెలిపారు. గ్రామానికి నీరు సరఫరా అవుతున్న ఫీడర్ కెనాల్‌లో పూడిక పేరుకుపోవడం వల్ల యాసంగి పంటలకు నీరు చేరడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోకూస రవి, కుశాల అంజయ్య, ఏనుగుల మహేందర్ , గడ్డమీది మహేష్, పొనగంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

## గోవూర్ లోయూరియా కొరతపై రైతుల రాస్తారోక





**విజేత బాన్సువాడ :** గోవూర్ గ్రామంలో యూరియా ఎరువు కొరతతో రైతులు రోడ్డుపైకి వచ్చి రాస్తారోక నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా మోస్ర మండలం గోవూరు గ్రామంలో రైతులు యూరియా అందుబాటులో లేక పంటల సాగు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాలకు మళ్లింపులు చేయకుండా స్థానిక రైతులకు అక్కడికక్కడే యూరియా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల ఆందోళనపై స్పందించిన అధికారులు యూరియా సరిపడా అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోక విరమించారు. కార్యక్రమంలో గోవూర్ గ్రామ రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి ప్రమాణ స్వీకారోత్సవంలో
# పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు రాజేష్



**విజేత, ములకలపల్లి :** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగిన అశ్వారావుపేట మున్సిపల్ సభ్యుల ప్రమాణ స్వీకారో త్సవం అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్ బాబు లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ ఆయన మాట్లాడుతూ తొలి మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ హస్తగతం కావటం సంతోషమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి ఎంతగానో ఉందని అపూర్వ విజయం కాంగ్రెస్ పార్టీకి అందజేసిన అశ్వారావుపేట మున్సిపాలిటీ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్ దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకా రమేష్ పాల్గొన్నారు

## యజ్ఞం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుంది

ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీధరానంద భారతి స్వామి వెల్లడి




**విజేత,ఆర్మూర్ :** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యాన యోగ ఆశ్రమంలో 25 రోజుల అధర్వవేద పారాయణ మహా యజ్ఞంలో భాగంగా 5వ రోజు సోమవారం జ్యోతి ప్రకాశనం అనంతరం వేదమంత్రోచ్చరణలతో అధర్వవేద మహా యజ్ఞాన్ని వైదిక ధర్మ విస్తృత ప్రచారకులు శ్రీధరానంద భారతి స్వామి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన వక్త వేద పునీతనంద భారతి స్వామి నిర్వహించారు. భజన కళాకారులుసామూహిక ఆధ్యాత్మిక భజనలు చేశారు. వైదికరచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ధర్మప్రబోధకులు శ్రీధరానంద భారతి స్వామి,వైదిక పురోహితులు,ప్రముఖ రచయిత వేద పునీతానంద భారతి స్వామి భక్తులను, ధార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చెడును పారద్రోలడానికి, రోగ నివారణకు,శాంతి మరియు శ్రేయస్సు కోసం ప్రత్యేక మంత్రాలు పఠనం చేసి ఆయుర్వేద సంబంధిత వైద్యం రక్షణ మంత్రాలు గృహప్రవేశం వంటి శుభకార్యాల నిమిత్తమై ఆచరించే యజ్ఞ విధానాన్ని సోదాహరణంగా చెప్పారు. నిత్య జీవిత సమస్యల పరిష్కార మార్గాన్ని తెలిపారు. అధర్వణ వేద మంత్రాల ద్వారా యజ్ఞం చేయడం వలన ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం,సమాజశాంతి నెలకొంటుంది అని అన్నారు. ఈ అధర్వణ వేద మహా యజ్ఞంలో నిజామాబాద్ జిల్లా నుండి భక్తులు, ధార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ , కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం..

చైర్మన్, దమయంతి గోవర్ధన్ రెడ్డి ఏకగ్రీవం,

వైస్ చైర్మన్ గా యుగంధర్ రెడ్డి.



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర నూతన మున్సిపాలిటీ సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కచైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 8 మంది, చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు ఏకగ్రీవంగా మద్దతు పలికినట్లు ప్రత్యేక కలెక్టర్ రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు తెలిపారు.

## 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత విజయంతో బెల్లంపల్లిలో భారీ విజయోత్సవ ర్యాలీ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల వసంత ఘన విజయం సాధించిన సందర్భంగా వార్డులో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పుల మోత, బాణాసంచా, నినాదాలతో 15వ వార్డు అంతా విజయోత్సాహంతో మార్మోగింది. చింతల వసంతను అభిమానులు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన చింతల వసంత, నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను. 15వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఈ విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో వార్డు అభివృద్ధికి కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం




**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి లోని 220/ 132/ 33 కె.వి ఉపకేంద్రములో మరమ్మత్తులు (33ఖ౨ బస్ బార్ క్లాంపులు, ఏ బి స్విచులు మరియు జంపర్స్ మరమ్మత్తులు) చేపట్టడానికి ట్రాన్స్కో అధికారులు నిర్ణయించడం జరిగింది. 220/ 132/ 33 కె.వి వనపర్తి ఉపకేంద్రము నుండి ఉన్నటువంటి 33 కెవి అన్ని ఫీడర్ల విద్యుత్తు సరఫరాను మంగళవారం తేదీ:17.02.2026 రోజు నిలిపివేయడం జరుగుతుంది. కావున మంగళవారం తేదీ:17.02.2026 రోజు ఉదయం 8:00 గంటల నుండి 10:00 వరకు వనపర్తి పట్టణం, వనపర్తి రూరల్ గ్రామాలు, పాన్గల్, గోపాల్పేట్, ఏదుల, పెబ్బేర్, రేవల్లి, పెద్దమందడి మరియు కొత్తకోట మండలాలకు సంబంధించిన గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది. గృహ, వ్యాపార, పరిశ్రమలు మరియు వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని వనపర్తి డివిజనల్ ఇంజనీర్ ఏ శ్రీనివాసులు మరియు డి శ్రీనివాసులు ఏ డి ఈ వనపర్తి గార్లు కోరడం జరిగింది. ఏ శ్రీనివాసులు డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్, టీజీఎస్పిడీసీఎల్ వనపర్తి వారు తెలిపారు

## రెండు రోజులపాటు ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవాలు!

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరు!!

అన్నదానం నిర్వహించిన పబ్బ సరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు!!!







**విజేత, శివంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా శ్రీఉమామహేశ్వరుల కళ్యాణం ఆలయ ధర్మకర్తలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతులు, పబ్బ మహేష్ గుప్త, స్వాతి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం కమనీయంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగింది. అంతకు ముందు మృత్యుంజయ హోమం, రుద్రాభిషేకం క్రతువులను వేదపండితులు శాస్త్రుల వామన శర్మ నెత్రుత్వంలో అర్చకులు జరిపించారు. ఉమామహేశ్వరుల కళ్యాణ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి ఆశీస్సులుఅందుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు మండల ప్రజలపై ఎల్లపుడు ఉండాలని, ఇంతటి ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్న పబ్బ రమేష్ రమేష్ కుటుంబ సభ్యులకు మరింత సేవ చేసుకునే భాగ్యం నిండుగా కలిగించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు ఆమె అన్నారు. అనంతరం పబ్బ మహేష్ గుప్త కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భక్తులందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వామివారి కళ్యాణవేడుకలలో గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,సర్పంచులు వెంకటేశ్వర్, బ్యాగరి నర్సయ్య, విజయ్ నాయక్, మోకాళ్ల నవీన్, చింతకాయల కుమార్, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి రామగౌడ్,జంగం విజయ వెంకటేష్,వంజరి గౌరీశంకర్, కొండల్, బాసంపల్లి పోచగౌడ్,పైనం యాదగిరి, పవన్ గుప్త,చంద్రకళ శ్రీశైలం యాదవ్, మర్రి మహేందర్ రెడ్డి, కల్లూరి వెంకటేష్, అధిక సంఖ్యలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్ నిఘా తెలుగు దినపత్రిక డైరీ ఆవిష్కరణ



**విజేత, దేవరకొండ :** దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో పోలీస్ నిఘా 2026 నూతన సంవత్సర డైరీని ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో దేవరకొండ డి.ఎస్.పి దేవరకొండ సి.ఐ గుండ్లపల్లి డిండి సి.ఐ ముఖ్య అతిథులుగా పాల్గొని డైరీని విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా ఉంటూ, సమాజంలో నేరాల నియంత్రణకు ఇలాంటి ప్రచురణలు దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీస్ శాఖకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, అత్యవసర నంబర్లు నిఘా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ డైరీ రూపొందించబడింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆర్టీఐ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డా,కొర్ర. కిషన్ నాయక్ పోలీస్ నిఘా పులిజాల గోవర్ధన్ డివిజన్ రిపోర్టర్, రాపోలు మోహన్ నల్గొండ జిల్లా ఇన్చార్జ్ , మనం పేపర్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి పేర్ల మహేష్ , ప్రజా వాయస్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వింజమూరి సత్యనారాయణ పాల్గొన్నారు. అధికారులు డైరీని ఆవిష్కరించిన అనంతరం పోలీస్ నిఘా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## కృతనపల్లి మున్సిపాలిటీలో
# ప్రమాణస్వీకారం వాయిదా..

చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం లో గందరగోళం.







**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని కృతనపల్లి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం వాయిదా పడటం స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నేడు జరగాల్సిన చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తయినా, కౌన్సిలర్లు సమయానికి హాజరు కాకపోవడంతో కోరం లేనందున అధికారులు ఎన్నికలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఆశగా ఎదురుచూసిన కార్యక్రమం చివరికి నిరాశగా మారింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వరకు వచ్చిన కాంగ్రెస్ కౌన్సిలర్లు వెను తిరిగి వెళ్లారన్న సమాచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. మునిసిపల్ లో మెజారిటీ ఉన్నట్లు చెప్పుకుంటున్న బి ఆర్ ఎస్ పార్టీకి ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరి చివరి నిమిషంలో సమీకరణాలు మారాయా..? మారుతున్నాయా...? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి పెరుగుతోందన్న మాట వినిపిస్తోంది. మొదటి నుండి ఉన్న సీనియర్లకు కుచ్చుటోపీ పెట్టి, డబ్బులు ఉన్న వారికి లేదా ఆర్థికంగా బలమైన వర్గాలకు దగ్గరైన వారికి పదవులు ఇస్తున్నారన్న ఆరోపణలు. క్యాతనపల్లి మునిసిపల్ లో ఏసీపీ రవికుమార్, సీఐ రమేష్, పట్టణ ఎస్సై శ్రీధర్ పోలీసుల ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా భద్రతా చర్యలు కొనసాగితే ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశం లేదని స్థానికులు భావిస్తున్నారు.

## బిచ్కుంద మున్సిపాలిటీ నూతన అధ్యక్షులుగా సీమ శెట్కార్, ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి ఏకగ్రీవం ఎన్నిక

ప్రమాణస్వీకారం చేసిన మున్సిపాలిటీ పాలకవర్గం




**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మార్కెట్ కమిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఎన్నికల అధికారులు నిర్వహించారు. బిచ్కుంద మున్సిపాలిటీ మొదటి అధ్యక్షులుగా సీమ శెట్కార్, ఉపాధ్యక్షులుగా భాగ్యలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, పాలకవర్గానికి ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిచ్కుంద పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర వహించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. బిచ్కుంద మున్సిపల్ లో ఇంతటి ఘనవిజయం అందించిన కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఉపసర్పంచ్ బానోతు శ్రీను



**విజేత ఖమ్మం :** రఘునాధపాలెం మండలం హరియాతండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్‌గా గెలుపొందిన బానోతు శ్రీను,కేవలం రెండు నెలల్లోనే పనులతో ముద్ర వేసిన నాయకుడిగా గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లు అందించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, తాగునీటి సమస్య తగ్గించేందుకు చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఇవి మాటలు మాత్రమే కాకుండా, కార్యరూపంలో చూపించిన పనులేనని గ్రామ ప్రజలు గర్వంగా చెబుతున్నారు. ఇప్పటికే రెండు నెలల్లో అభివృద్ధి పనులతో ముందడుగు వేసిన బానోతు శ్రీను , రాబోయే ఐదు సంవత్సరాల్లో హరియాతండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధైర్యంగా వెల్లడించారు. “గ్రామ అభివృద్ధి నా బాధ్యత... యువత భవిష్యత్తు నా లక్ష్యం” అని ఆయన పేర్కొనగా, ఆ మాటల్లో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం గ్రామ ప్రజలకు కొత్త ఆశలను నింపుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అండదండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని శ్రీను హామీ ఇచ్చారు. హరియాతండ గ్రామం మరింత అభివృద్ధి దిశగా దూసుకెళ్లాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## పోరాడి ఓడిన యువ కిరటమా నీకు వందనాలు...

ఒకటవ వార్డు స్వతంత్ర అభ్యర్థి గోనె సాయిలు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి

అధికార పార్టీకి ముచ్చమటలు పట్టించిన సాయిలుకు ప్రజల నీరాజనం



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీలోని ఒకటో వార్డు స్వతంత్ర అభ్యర్థి గోనె సాయిలు (ఎంఏ సోషలాజి ఎల్ఎల్ బి) చదువుకున్న యువకుడు, రాజకీయ అనుభవం లేదు, వెనుక బలం లేదు, బలగం, సైన్యం లేదు ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఒక్కడే ఒంటరిగా పోరాటం చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. అధికార పార్టీ ఎమ్మెల్యే వందల మంది కార్యకర్తలు ప్రతిరోజు సభలు సమావేశాలు నిర్వహించిన ప్రజలకు అన్ని ప్రలోభాలు పెట్టిన కేవలం 7 ఓట్లతోనే అధికార పార్టీ గెలిచింది. ఇబ్బందులకు గురిచేసిన ప్రలోభవలో గురిచేసిన అధర్య పడకుండా ఒంటరిగా పోరాడు పోరాడిన సాయిలుకు బిచ్కుంద వాసులు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. ప్రజలే నా బలం, యువకులే నా ఆయుధం ఒడియా ప్రజల్లోనే ఉంటా, ప్రజల సమస్యలపై పోరాడుతానన్నారు. తనను ఇంతగా అభిమానించి గెలుపు దిశగా తీసుకెళ్లిన ప్రజలందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ ను పరామర్శించిన సీపీ



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ ని నగర పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం పరామర్శించారు. జిల్లా పాస్ పోర్ట్ కార్యాలయం లో విధులు నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్ 1921, ఎన్. గంగా ప్రసాద్ ఆదివారం ప్రమాదానికి గురి కాగా వెంటనే జిల్లా మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేర్పించారు. కానిస్టేబుల్ ని పరామర్శించిన అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను సీపీ అడిగి తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. చికిత్సకు సంబంధించి పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ప్రశాంత్ (పలమనాలజిస్ట్), డాక్టర్ మణిదీప్ రెడ్డి (ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ వసు (అనస్తీషియా), జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి కె ఎల్ ఆర్

కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్ పేట 119 సర్వేనంబర్ పేదలకు భరోసా,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడితో మిఠాయిల పంపిణీ కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,హామీ ఇచ్చారు.కాలనీ సమస్యలు, బడంగ్ పేటలో 119 సర్వేనంబర్ లో స్థలాలు ఉన్న లబ్ధిదారులతో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, పేదల ఇళ్లపై వచ్చిన సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ కాలనీలను పరిశీలించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు కిచ్చెన్నగారు సూచించారు. నాదర్గుల్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని జిహెచ్ఎంసి అధికారులను కె ఎల్ ఆర్, తెలిపారు .ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్ నాయకులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతర ప్రాంతమంతటా నిరంతర నిఘా కట్టుదిట్టమైన భద్రత

మెదక్ అదనపు ఎస్పీ మహేందర్





**విజేత,పాపన్నపేట :** ఏడుపాయలలో రెండవ రోజు జరుగుతున్న వన దుర్గామాత జాతర సందర్భంగా నిర్వహిస్తున్న బండ్ల ఊరేగింపు సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ జాతర ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును స్వయంగా పరిశీలించారు. బండ్ల ఊరేగింపు మార్గం, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను అదనపు ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏడుపాయల వన దుర్గామాత జాతర రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుండటంతో, బండ్ల ఊరేగింపును తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎలాంటి తొక్కిసలాటలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా నియంత్రించడం, పార్కింగ్ ప్రాంతాల్లో సిబ్బందిని నియమించడం, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అలాగే జాతర ప్రాంతమంతటా నిరంతర పోలీస్ నిఘా కొనసాగిస్తూ, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అదనపు ఎస్పీ తెలిపారు.

## కోటగుళ్ళు అభివృద్ధిలో పాలుపంచుకుంటాం

శివరాత్రి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది

భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్









**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఆయన కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆయనకు ఘన స్వాగతం పలికింది. మొదట శివ కళ్యాణ మహోత్సవంలో ఎస్పీ పాల్గొన్నారు. అనంతరం గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమ వేదికపైకి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ వేడుకలకు ఇంతమంది జనం వస్తారని ఊహించలేదని అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా పోలీసుల పక్షాన ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బృందాలను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో గణపురం సిఐ కరుణాకర్ రావు, ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య, గోరి కొత్తపల్లి ఎస్ఐ దివ్య,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన ఎలా పనులు జరుగుతాయి







తుక్కుగూడ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ టిపిఓ వారి నోటీసులు లెక్క చేయరా

తుక్కుగూడ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారి పై పలు అనుమానాలు

అక్రమ నిర్మాణాల పనులు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఎందుకు చర్యలు తీసుకోరు

ఇదంతా టౌన్ ప్లానింగ్ అధికారికి తెలిసి జరుగుతున్న మౌనం ఎందుకు

**విజేత మహేశ్వరం :** మహేశ్వరం తుక్కుగూడ జిహెచ్ఎంసి ఇమామ్ గూడ లో శ్రీశైలం జాతీయ రహదారి పక్కన అక్రమంగా నిర్మాణాలుజరుగుతున్నాయి, గతంలో పలు పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించిన తుక్కుగూడ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు , టౌన్ ప్లానింగ్ అధికారి రఘునాథ్ అక్రమ నిర్మాణాల యాజమాన్యానికి నోటీసులు పంపించామని తెలిపారు, నోటీసులు పంపించి చేతులు దులుపుకున్నారా, లేక నోటీసులు పంపించామని తెలియనట్టు,నటిస్తున్నారా, నోటీసులు పంపించిన పనులు యధావిధిగా ఎలా జరుగుతాయి, ఎందుకు జరుగుతున్నాయి ఇది అధికారులకు తెలియదా, తెలిసి జరుగుతుందా, లేక తెలియక జరుగుతుందా ఇదంతా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు,యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే, టిపిఓ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, స్థానిక ప్రజలు నోటీసులు ఇచ్చిన పనులు జరుగుతున్నప్పుడు అధికారులు వచ్చి చర్యలు తీసుకోవాలి కదా ఎందుకు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు, నోటీసులు ఇచ్చిన పనులు జరుగుతున్నాయి, అంటే టిపిఓ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు, అక్రమ నిర్మాణాల వారికి అధికారులు సహకరిస్తున్నారు, కనుకనే వారు యదేచ్చగా నిర్మాణాలు చేసుకుంటున్నారు, అక్రమనిర్మాణాలు జరుగుతున్నాయని టౌన్ ప్లాన్ అధికారికీ మీడియా వారు సమాచారం ఇచ్చిన పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం, వివరణ :----- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, మరోసారి వారికి నోటీసులు వచ్చి చర్యలు తీసుకుంటామని అన్నారు, ప్రతి ఒక్కరు, అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని : జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు తెలిపారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా భవిష్యత్తు విద్యా విధానం

పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

పాఠశాలలో విద్య నాణ్యతను మెరుగుపరచాలి

డాక్టర్ వంగిపురం శ్రీనాథచారి



**విజేత గజ్వేల్ :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డాక్టర్ వంగిపురం శ్రీనాథచారీ అన్నారు. గజ్వేల్ లోనీ సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లి తల్లిదండ్రుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గిన్నిస్ రికార్డు గ్రహీత డాక్టర్ వంగిపురం శ్రీనాథచారి, రెవరెండ్ సిస్టర్ పౌలిన్ నుసి అధ్యక్షులు హైదరాబాద్ ప్రావిన్స్. ప్రిన్సిపాల్ సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్, రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ బాబు పటాన్ చెరువు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు గ్రహీత డాక్టర్ వంగిపురం శ్రీనాథచారీ మాట్లాడుతూ మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా భవిష్యత్తు విద్యా విధానం పై పిల్లల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులకు వివరించారు. సిబిఎస్ఈ జదీూజు విద్యతో పిల్లల భవిష్యత్తు సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు, గజ్వేల్ లో పిల్లలకు సరైన విద్య అందించే ఏకైక పాఠశాల ఉంది అంటే అది సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని పేర్కొన్నారు. పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా? లేదా? పిల్లలు బాగా చదువుతున్నారా ? అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లి తండ్రి ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాల కు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతు న్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అనే విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు వస్తే పిల్లల సామర్థ్యం తెలుస్తుందని వివరించారు. పిల్లల ఉన్నతికి తల్లిదండ్రులు కృషి చేయాలి తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి ఉండాలన్నారు. ఒక విద్యలోనే కాకుండా సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడలో జిల్లా, రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో రాణించడం గౌరకరణం అని కొనియాడారు. అనంతరం పాఠశాల పి ఈ టీ నర్సింలు ను గిన్నిస్ రికార్డ్ గ్రహీత డాక్టర్ వంగిపురం శ్రీనాథచారీ అభినందించారు. క్రీడలో రాణించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వేగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు అప్డేట్ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లాగే కాలానికి అనుగుణంగా తమనుతాము మార్చుకోవాలన్నారు. కృత్రిమ మేధస్సు, నైపుణ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ముందు ముందు సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివే విద్యార్థులు గిన్నిస్ రికార్డు లు వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ సుష్మా, కరెస్పాండెంట్ సిస్టర్ బ్రిడ్జిట్, రెవెరెంట్ సిస్టర్ షారి ట్రెసా తురక, పాఠశాల పి ఈ టీ నర్సింలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై పుస్తకం ఆవిష్కరణ





**విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ భవాని సహితా గణపేశ్వరాలయం కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోటగుళ్లను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గంగాధర్ నాగరాజులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్ రచించిన పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోటగుళ్ల అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి మరో 50 కోట్లు మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు. ఆలయ విశిష్టత నిర్వహణపై పుస్తకాన్ని ప్రచురించిన ఏవి ఎల్ ఎన్ రావు దంపతులను రచించిన సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పోషకులు నిర్వాహకులు, డాక్టర్ కోదూరు నవీన్ కుమార్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, మాజీ సర్పంచ్ దూడపాక శంకర్, బోనాల రాజమౌళి,ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా దండి లక్ష్మీ ఏకగ్రీవ ఎన్నిక





**విజేత : హుస్నాబాద్ :** హుస్నాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశం శాంతియుతంగా, ఘనంగా ముగిసింది. ఈ సమావేశానికి మొత్తం 20 మంది సభ్యులతో పాటు ఒక ఎక్స్‌అఫిషియో సభ్యుడు హాజరయ్యారు. చైర్‌పర్సన్ పదవికి 14వ వార్డు సభ్యురాలు దండి లక్ష్మీ పేరును చెన్నమేని అనూష ప్రతిపాదించగా ఆకుల రజిత, కేశవేని రమేష్, శోభన్ బాబు తదితర సభ్యులు బలపరిచారు. అనంతరం జరిగిన చర్చల్లో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమెకు మద్దతు ప్రకటించారు. సభ్యుల సంపూర్ణ సమ్మతితో దండి లక్ష్మీని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీవో రామ్మూర్తి దండి లక్ష్మీతో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమెకు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన దండి లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, హుస్నాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.పారిశుద్ధ్యం, తాగునీరు,రోడ్లు,విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు,పేదలు,మహిళలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన చైర్‌పర్సన్‌కు అభినందనలు తెలిపార హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా చిత్తారి పద్మ రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక హుస్నాబాద్ మున్సిపాలిటీలో వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో మున్సిపల్ సభ్యులు సంపూర్ణంగా పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికను నిర్వహించారు. వైస్ చైర్‌పర్సన్ పదవికి 7వ వార్డు సభ్యుడు చిత్తారి పద్మ రవీందర్ పేరును పిల్లి తిరుపతి ప్రతిపాదించగా, వర ప్రసాద్, బొలిశెట్టి రాజు, వైద్యం కిరణ్ ప్రసాద్ తదితర సభ్యులు బలపరిచారు. సభ్యులందరి సమ్మతితో చిత్తారి పద్మ రవీందర్‌ను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీవో రామ్మూర్తి చిత్తారి పద్మ రవీందర్‌తో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు నూతన వైస్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన చిత్తారి పద్మ రవీందర్ మాట్లాడుతూ, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్‌పర్సన్‌తో కలిసి సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కుటుంబ విలువలను కాపాడుకోవాలి



సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు,

కెజి సిరిపురంలో 'ఐనాలావారి విజయోత్సవ సభ.

ముఖ్య అథిధిగా హాజరైన గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు.

వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన ఐనాల ఆత్మీయులు.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఉత్తమ సమాజ నిర్మాణానికి పునాదిలాంటి కుటుంబ విలువలను కాపాడుకుంటూ తరువాత తరానికి వారసత్వంగా అందించాలని కనకగిరి సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస రావు అన్నారు. కెజి సిరిపురం గ్రామంలో జరిగిన ఐనాలవారి ఆత్మీయ సమ్మేళన విజయోత్సవ సభలో ఆయన ముఖ్య అథిధిగా పాల్గొని మూడుతరాల కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి తరం పిల్లలకు పెద్దలపట్ల గౌరవం, ఒకరినొకరు సహకరించుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడేలా ఎదిగే తత్వాన్ని కుటుంబ సభ్యులు బాధ్యతగా తీసుకోవడం ఇతర కుటుంబాలకు ఆదర్శనీయమన్నారు. కుటుంబం అంటేనే సమాజ నిర్మాణానికి పునాది అన్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సహకారంతో ముందుకు సాగిపోయే సంస్కృతిని తర్వాత తరాలకు అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఐనాల వారి కుటుంబ సభ్యుల కార్యక్రమాలు ఇతరులకు దిక్సూచిగా ఉన్నాయన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం పచ్చగా ఒకరి ఎదుగుదలకు మరొకరు సహకరించుకుంటూ మొత్తంగా గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునేలా చేస్తూ వివాదరహితంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కుటుంబ విలువలు నానాటికి క్షీణిస్తున్నాయని ,ఫలితంగానే మానవ సమాజంలో అభివృద్ధి నిరోధక సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని వీటన్నింటిని నిరోధించే సాధనంగా కుటుంబ వ్యవస్థ బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో చిన్న పెద్ద ఐక్యంగా ముందుకు సా గేలా కార్యచరణ ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. గ్రామంలో అన్ని కుటుంబాలు సోదర భావంతో కలిసిపోయి ఒకరి ఆలోచన మరొకరు గౌరవించుకుంటూ వసుదైక కుటుంబం గా మారాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్ ఐనాల రాములు సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కనక రత్నం, శ్రీనివాసరావు, క్వాలిటీ ఇంజనీర్ కిరణ్ కుమార్ , ప్రవీణ్, ప్రముఖ కవి రచయిత సైదులు ఐనాల, తెలుగు ఉపాధ్యాయుడు భరత్ కుమార్, గురుమూర్తి, కృష్ణ సుధాకర్, దయాకర్, విద్యాసాగర్, రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ గా పీఠం కాంగ్రెస్ కైవసం



ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి ప్రమాణస్వీకారం

వైస్ చైర్మన్ గా అబ్దుల్ రజాక్

ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ చైర్మన్ పదవికి అవసరమైన సంపూర్ణ మెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ పదవిని తగ్గించుకుంది. వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో డీఆర్ఓ మంగీలాల్, మున్సిపల్ కమీషనర్ మధుసూధన్ రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం ప్రమాణ స్వీకారంకు ఏర్పాట్లు చేశారు. ప్రమాణ స్వీకారోత్సవంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎక్స్అఫిసియో హోదాలో పాల్గొన్నారు. పట్టణంలోని 36వ వార్డులకు గాను ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నుంచి 19 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నుంచి 12 మంది, బీజేపీ నుంచి ముగ్గురు, ఎంఐఎం 1, ఇండిపెండెంట్ 1 చొప్పున ప్రమాణ స్వీకారంకు హాజరయ్యారు. ముందుగా అందరిచేత కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే బీజేపీ నుంచి ముగ్గురు ఎంపీ కొండా సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తామని చెప్పి వెళ్లిపోయారు. అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి వెళ్లిపోయారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం తరువాత చైర్ పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నిక జరిగింది.

**ఏకగ్రీవంగా చైర్ పర్సన్ ఎన్నిక**

తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్గా పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా అబ్దుల్ రజాక్ కూడా ఎన్నికయ్యారు. 12వ వార్డు నుంచి పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, 29వ వార్డు నుంచి అబ్దుల్ రజాక్ కౌన్సిలర్లుగా ఎన్నికైన విషయం విధితమే చైర్ పర్సన్ గా నీరజను కౌన్సిలర్ అబ్దుల్ రజాక్ ప్రతిపాదించగా, 22వ వార్డ్ కౌన్సిలర్ మనపురం రామకృష్ణ బలపరిచారు. వైస్ ఛైర్పసన్ గా అబ్దుల్ రజాక్ ను వేణు గోపాల్ ప్రతిపాదించగ జుంటిపల్లి వెంకటేష్ బలపరిచారు.

**పట్టణ అభివృద్ధికి కృషి చేయండి : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు మున్సిపల్ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ అధిరోహించడం పట్ల ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారం తరువాత చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అందరూ సమన్వయంతో పని చేసి పట్టణ అభివృద్ధి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. పార్టీలకతీతంగా పాలన చేపట్టిన మున్సిపల్ కీర్తిప్రతిష్టలు పెంచాలని సూచించార. తాండూరు పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేంద్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా కట్కం రవీందర్





**విజేత,రాయికల్:** రాయికల్ మున్సిపాలిటీలో గత రెండు రోజులుగా కొనసాగిన రాజకీయ ఉత్కంఠకు సోమవారం తెరపడింది. చైర్మన్ పీఠానికి ఇద్దరు కౌన్సిలర్లు మాత్రమే తమ పేర్లను అధికారులకు అందజేశారు.భారతీయ జనతా పార్టీ నుండి కల్లెడ చిన్న ధర్మపురి ని చైర్మన్ అభ్యర్థిగా కూనారపు మానస ప్రతిపాదించగా తోపారపు ప్రశాంతి బలపరిచారు.భారత రాష్ట్ర సమితి నుండి కట్కం రవీందర్ ను చైర్మన్ అభ్యర్థిగా తురగ సౌజన్య ప్రతిపాదించగా ఎలిగేటి లతిక బలపరిచారు.భారాస సభ్యులకు కాంగ్రెస్, స్వతంత్ర సభ్యులు మద్దతు ఇవ్వడంతో భారాస పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్నారు. రాయికల్ మున్సిపాలిటీ చైర్మన్ గా కట్కం రవీందర్,వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ..... తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు పార్టీ నాయకత్వానికి, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణాన్ని సభ్యులందరి సమన్వయంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య మాట్లాడుతూ అందరితో కలిసి పనిచేస్తూ పట్టణాభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మున్సిపాలిటీలో

# కాంగ్రెస్ తిరుగులేని విజయం

ఘనవిజయం అందించిన ఎమ్మెల్యే జారే ప్రశంసలవెల్లడి



**విజేత, ములకలపల్లి :** అశ్వరావుపేట మండల కేంద్రాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో అశ్వరావుపేట ను మున్సిపాలిటీ సాధించుకొని, ఇటీవలే జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్నికల ప్రచార వ్యూహంతో వారు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లి, మున్సిపాలిటీ ఎన్నికల సమరభేరి మోగినప్పటినుండి అశ్వరావుపేట లోనే మఖం వేసి ప్రతి గడప గడపకు తిరుగుతూ తనదైన శైలిలో, వినూత్న రీతిలో ప్రచారములో పాల్గొని, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, దీటైన సమాధానాలతో తన అనుచర గణంతో పక్కా ప్రణాళికతో ఓటింగ్ సరళిని, ఓట్ మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా అమలు చేసి 17 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మున్సిపల్ శాఖ మంత్రి వర్యులకు బహుమతిగా ఇవ్వడం జరిగింది. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి వల్లనే అశ్వరావుపేట మున్సిపాలిటీలో ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. ఇంతటి ఘన విజయం అందించిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ గెలుపులో సహకారం అందించిన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ , ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభిమానులకు, జూపల్లి రమేష్ అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ జారే సైన్యం సభ్యులు, అశ్వరావుపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, అశ్వరావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి యండి ఫజల్ భక్షి, కాక రమేష్ దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, యువ నాయకులు సురభి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ గా

## ప్రమాణ స్వీకారం చేసినఅక్కి శ్రీనివాస్ గౌడ్



**విజేత పెబ్బేర్ :** పెబ్బేర్ అక్కి శ్రీనివాస్ గౌడ్.సీనియార్టీకి గౌరవం ఇచ్చిన ఎమ్మెల్యే తూడి మెఘరెడ్డినిర్ణయంతో చైర్మన్ పిటంపై అక్కి శ్రీనివాస్ గౌడ్ పెబ్బేర్ శ్రీనివాస్ గౌడ్ 20ఏళ్ల రాజకీయ ప్రస్తావానికి లభించిన అరుదైన గుర్తింపు వైస్ చైర్మన్ పరుమయ్యగారి సుమిత్ర ఎల్లారెడ్డి ప్రమాణ స్వీకారం పెబ్బేర్ మునిసిపల్ రాజకీయాల్లో రోజుల తరబడి కొనసాగిన ఉత్కంఠంకు ఎట్టికేళ్లకు తెర పడింది తీవ్ర పోటీ అంతర్గత చర్చలు సమీకరణల మధ్య అక్కి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ గాఎన్నికయ్యారు పార్టీలో పలువురు ఆశావాహులు పోటీల్లో ఉన్నప్పటికీ చివరకు సీనియార్టీ అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ అక్కి శ్రీనివాస్ గౌడ్.ను చైర్మన్ పీఠానికి ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది చైర్మన్ పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది రెడ్డి కులానికిఅవకాశం ఇవ్వాలన్న వాదన ఒకవైపు ఉండగా పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కృషిచేసిన సీనియర్ నాయకుడికి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయంతో మరోవైపు బలంగా వినిపించింది ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తూడి మెఘరెడ్డి కీలకంగా వ్యవహరించి సీనియార్టీ బట్టి పార్టీకి చేసిన సేవలను పరిగణంలోకి తీసుకుని అక్కి శ్రీనివాస్ గౌడ్ పేరును ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి చైర్మన్ ఎన్నిక అనంతరం జరిగిన ప్రక్రియలో సుమిత్రమునిసిపల్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ వైస్ చైర్మన్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు.

## బైకు అదుపు తప్పి ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ మృతి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెదునూరు గ్రామానికి చెందిన శ్రీమతి నల్లి అశ్విని (వయస్సు 27 సంవత్సరాలు) తన భర్త నల్లి శ్రీనివాస్ (వయస్సు 37 సంవత్సరాలు), మహేశ్వరం బస్ డిపోలో ఆర్టిసి డ్రైవర్గా పనిచేస్తున్న వ్యక్తి మరణానికి సంబంధించి ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదు ప్రకారం, 15.02.2026 రాత్రి విధులు ముగించుకుని శ్రీనివాస్, తన పల్సర్ మోటార్ సైకిల్ (నెం. టీజీ07-జీణ-1471) పై పులిమామిడి మార్గం ద్వారా ఇంటికి తిరిగి వస్తుండగా, రాత్రి సుమారు 22:40 గంటల సమయంలో పులిమామిడి, బాచుపల్లి గ్రామాల మధ్య, మయూరి ఫార్మ్ హౌస్ సమీపంలో ఎడమవైపు మలుపు వద్ద వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డుకు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తలకు, కాళ్లకు తీవ్రమైన గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ విషయం ప్రయాణికుల ద్వారా కుటుంబ సభ్యులకు తెలియగా, వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. అట్టి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్ట్మార్టం నిర్వహించి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కందుకూర్ పోలీసులు తెలిపారు. అలాగే రాత్రి సమయంలో రహదారులపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్బెల్ట్ ధరించాలి. యూ-టర్న్లు మలుపుల వద్ద నెమ్మదిగా ప్రయాణించాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఇన్స్పెక్టర్ సీతారాం, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. పరమేశ్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శివంపేటలో

# దుర్గామాత జాతర ఉత్సవాలు!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రోజులపాటు ఘనంగా దుర్గామాత ఉత్సవాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుర్గామాత జాతరకు పరిసర గ్రామాల నుంచి కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు గౌరంగం వంటి కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా

## సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ నిషేధ ఆజ్ఞలు

ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కి సంబంధించి మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉన్నందున, ఇప్పటికే ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ సెక్షన్ 163 దీమీూ నిషేదాగ్నలు ఇచ్చారు. కనుక ముగ్గురు అంతకన్నా ఎక్కువమంది చట్టావ్యతిరేకంగా గుమ్మికూడ రాదు అని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా ఎవరైనా చట్టవ్యతిరేకంగా గుమ్మికూడిన లేదా గుమ్మికూడాలని పిలుపునిచ్చిన, సోషల్ మీడియా ద్వారా పిలుపునిచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ వారికి సహకరించాల్సిందిగా కోరుతున్నాము అని ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

## దేవరకొండలో ఘనంగా

## మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

మరింత బాధ్యతతో,మరింత కట్టుబాటుతో పనిచేస్తాం.





**విజేత, దేవరకొండ :** దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో ఆర్డిఓ రమణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రకమంలో పాల్గొని,మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్ , కౌన్సిలర్ లకు పుష్పగుచ్చం అందజేసి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవిస్తూ, మున్సిపాలిటీ అభివృద్ధికి బలమైన నాయకత్వం ఏర్పడాలని ఆకాంక్షించారు నూతన ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో దేవరకొండ పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణ రెడ్డి నూతన పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నేడు జరిగే కెసిఆర్ జన్మదినం సందర్భంగా

# బోరుబావి తవ్వించిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా!!



**విజేత, శివంపేట :** తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా శివంపేటలో మొదటి వార్డులో బోరుబావిని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధులతో బోరుబావిని తొవ్వించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ షేర్పల్లి నరేష్, కొవ్వూరి యాదగిరి కమలయ్య గారి మల్లేశ్వరి నరసింహులు పెద్దకోళ్ల విక్రం, రెడ్డిపల్లి అశోక్, మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, కొవ్వురి వెంకటేష్, బాసంపల్లి పోచ గౌడ్,ముయ్యడ్డి సింహం, సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, దడువై అశోక్, దొడ్ల అశోక్, వరగంటి రమేష్ గుప్త,పైనం యాదగిరి పెద్ద ఎత్తున పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు కాలనీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బండ చంద్రయ్య

## పార్థివదేహానికినివాళులర్పించి ఎమ్మెల్యే

చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే

కల్వకోల్ సుశీలమ్మ"మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పరిదిలోని సిరిగిరి పురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సబ్యులు బండ నరసింహ, తండ్రి "కీర్తిశేషులు" బండ చంద్రయ్య, గంగారం గ్రామ వాస్తవ్యురాలు "కీర్తిశేషులు" కల్వకోలు సుశీల మరణ వార్త తెలుసుకున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సిరిగిరి పురం గంగారం గ్రామాలు చేరుకొని "చంద్రయ్య, సుశీలమ్మ" పార్థివదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..అలాగే ఇటీవల మరణించిన సిరిగిరి పురం గ్రామ వాసి "కీర్తిశేషులు" కాసుల యాదయ్య,కుటుంబ సభ్యులను పరామర్శించారు.. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు , పాల్గొన్నారు,

# ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మరియు వార్డు సభ్యులు నారపోగు కాటమ్మ ,పింగులు తిరుపతయ్య ,నారపోగు నాంచారి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని కాలనీలో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు.పార్టీ విభేదాలు లేకుండా అభివృద్ధిలో ఐక్యంగా ముందుకు సాగి కాలనీలోని అన్ని సమస్యలను తీర్చుకొని ఆదర్శనీయంగా ఉండాలని ఈ సందర్భంగా కవి రచయిత ఆయనల సైదులు సూచించారు. అదేవిధంగా కాలనీవాసులకు రీడింగ్ రూమ్, పాఠశాలలో గ్రంథాలయ నిర్మాణం తదితర విద్యాసంబంధ కార్యక్రమాలను మరింత వేగవంతంగా నిర్వహించాలని కోరారు. చదువు అనే ఆయుధాన్ని పిల్లలకు అందిస్తే జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం సులభం అవుతుందని ప్రజా ప్రతినిధులను కోరారు.

## మున్సిపల్ చైర్పర్సన్ ను

## సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**విజేత వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ను ,వైస్ చైర్పర్సన్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సత్య భారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల. శ్రీనివాస్ ముదిరాజ్ , వైస్ చైర్మన్ మల్లేషం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురేష్, రమేష్ నాయక్, పాపి రెడ్డి, వట్టం నర్సిములు తదితరులు కలసి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.



# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎగిరిన కాషాయ జెండా

## మేయర్ గా కొలగాని శ్రీనివాస్

## డిప్యూటీ మేయర్ గా సునీల్ రావు






**విజేత : కరీంనగర్ :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి సామాన్యుడికే దక్కింది. భారతీయ జనతా పార్టీ పక్షాన మేయర్ అభ్యర్థిగా 2వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ పేరును ఖరారు చేసింది. డిప్యూటీ మేయర్ గా మాజీ మేయర్ సునీల్ రావును ఎంపిక చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఈ మేరకు వారి పేర్లను ఖరారు చేస్తూ లేఖపై సంతకం చేశారు. బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి ఆ లేఖతో కూడిన కవర్ ను తీసుకుని ఈరోజు ఉదయం కరీంనగర్ కు విచ్చేశారు. ఈ నేపథ్యంలో నగరంలోని వి.కన్వెన్షన్ లో బీజేపీ కార్పొరేటర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా బీజేపీ కరీంనగర్ జిల్లా ఇంఛార్జీ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ల సమక్షంలో డాక్టర్ మనోహర్ రెడ్డి హైకమాండ్ ఖరారు చేసిన పేర్లను కార్పొరేటర్లకు తెలియజేస్తూ వారి అభిప్రాయాలు చెప్పాలని కోరారు.ఈ సందర్భంగా 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ మేయర్ అభ్యర్థిగా కొలగాని శ్రీనివాస్ పేరును ప్రతిపాదించగా,62వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ బలపర్చారు.అట్లాగే డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా సునీల్ రావు పేరును 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ప్రతిపాదించగా, 51వ డివిజన్ కార్పొరేటర్ భండారి వేణు బలపర్చారు. బీజేపీ సీనియర్ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, వాసాల రమేశ్ సహా బీజేపీ కార్పోరేటర్లందరూ కొలగాని శ్రీనివాస్, సునీల్ రావు పేర్లను మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులుగా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు చప్పట్లతో తమ ఆమోదం తెలిపారు. అక్కడి నుండి నేరుగా ప్రత్యేక బస్సులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు విచ్చేసిన కార్పొరేటర్లంతా ప్రమాణ స్వీకారం చేశారు. వాస్తవానికి కరీంనగర్ మేయర్ పదవిపై బీసీ కార్పొరేటర్లంతా ఆశలు పెట్టుకున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకున్న జిల్లా నాయకత్వం బీసీ, జనరల్ స్థానాల్లో గెలుపొందిన బీసీ కార్పొరేటర్ల పేర్లను, వారి బయోడేటాను రాష్ట్ర నాయకత్వానికి పంపింది. ఆ జాబితాలో ఉన్న ఒక్కో కార్పొరేటర్ పేరును, పార్టీకి చేసిన సేవలు, ప్రజల్లో ఉన్న పేరును పరిశీలించింది. చివరకు అంచలంచెలుగా ఎదిగిన సామాన్య కార్యకర్త కొలగాని శ్రీనివాస్ పేరును ఖరారు చేసింది. వాస్తవానికి మేయర్ అభ్యర్థి పదవి తనను వరిస్తుందని కొలగాని శ్రీనివాస్ అస్సలు ఊహించలేదు.సోమవారం ఉదయం బీజేపీ కార్పొరేటర్ల సమావేశంలో పార్టీ జిల్లా ఇంఛార్జీ గంగిడి మనోహర్ రెడ్డి కొలగానిని మేయర్ అభ్యర్థిగా రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసిందని తెలియజేయడంతో కొలగాని ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. కార్పొరేటర్లంతా వచ్చి కొలగానికి అభినందనలు తెలియజేస్తున్న సమయంలోనూ ఆశ్చర్యం, ఆనందంతోపాటు ఆనందంతో చెమర్చిన కళ్లతో అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సామాన్య కార్యకర్తనైన తనను మేయర్ కు ఎంపిక చేస్తుందని కలలో కూడా ఊహించలేదన్నారు. బీజేపీలో కష్టపడి, విధేయతతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయనే దానికి తానే నిదర్శనం అని చెప్పారు. 37 ఏళ్ల కొలగాని శ్రీనివాస్ 1989 జూన్ కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లిలో జన్మించారు. ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ చేసిన కొలగాని చిన్నప్పటి నుండే ఆర్ఎస్ఎస్ లో శాఖలో చురుకుగా పాల్గొనే వారు. 2013లోనే ప్రాథమిక శిక్షను పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే స్వామి వివేకానంద ఆలోచనలతో ప్రభావితమై ఎన్ఎస్ఎస్, ఎన్ వైపీ, ఏక్తా పరిషత్ సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. విద్యార్థి దశ నుండే రాజకీయాల పట్ల ఆసక్తి ఉండేది. 2007 నుండి 2009 వరకు భారతీయ జనతా యువ మోర్చాలో పనిచేసి యువజన పోరాటాల్లోనూ పాలు పంచుకున్నారు. 2007 నుండి 2009 వరకు ఎన్ఎస్ఎస్ వలంటీర్‌గా పనిచేసి 2010లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ వలంటీర్ అవార్డును అందుకున్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్టు చేరి దేశ సేవకు అంకితం కావాలని భావించిన కొలగాని 2009లో అసోంలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ పీస్ క్యాంప్ కు హాజరయ్యారు. లక్షద్వీప్, బెంగళూరు, యూపీ, రాజస్తాన్, ఉత్తరాఖండ్, హర్యానా, అండమాన్ నికోబార్ లలో నిర్వహించిన అనేక జాతీయ స్థాయి శిబిరాల్లోనూ పాల్గొన్నారు. యువత,పిల్లలతోపాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవారు. ఇప్పటి వరకు 15 సార్లు రక్తదానం చేశారు. 2009 నుండి 2013లో ఏక్తా పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొని ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేశారు. కొలగాని సేవలకు గాను 2005 లో భాయిజీ సేవా పురస్కార్, 2010లో ఎన్.ఎస్.ఎస్ ఉత్తమ వలంటీర్, 2021 -- కరోనా కాలంలో అందించిన సేవలకుగాను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా 'రక్షక్ అవార్డు'లను అందుకున్నారు. ఇక రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే 2014 నుండి 2019 వరకు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2020 నుండి 2025 వరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగారు. 2021 లో కరోనా వ్యాక్సిన్ జిల్లా కన్వీనర్ గా, 2023 నుండి 2024 వరకు కరీంనగర్ టౌన్-1 కన్వీనర్ గా, 2024 లో నీఫ్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2025 లో చొప్పదండి మండల సర్పంచ్ ఎన్నికల ఇన్‌చార్జ్ గా పనిచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు.

# అశ్వరావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ తిరుగులేని విజయం

## ఘనవిజయం అందించిన ఎమ్మెల్యే జారే ప్రశంసలవెల్లడి



**విజేత, ములకలపల్లి :** అశ్వరావుపేట మండల కేంద్రాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో అశ్వరావుపేట ను మున్సిపాలిటీ సాధించుకొని, ఇటీవలే జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్నికల ప్రచార వ్యూహంతో వారు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లి, మున్సిపాలిటీ ఎన్నికల సమరభేరి మోగినప్పటినుండి అశ్వరావుపేట లోనే మఖం వేసి ప్రతి గడప గడపకు తిరుగుతూ తనదైన శైలిలో, వినూత్న రీతిలో ప్రచారములో పాల్గొని, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, దీటైన సమాధానాలతో తన అనుచర గణంతో పక్కా ప్రణాళికతో ఓటింగ్ సరళిని, ఓట్ మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా అమలు చేసి 17 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మున్సిపల్ శాఖ మంత్రి వర్యులకు బహుమతిగా ఇవ్వడం జరిగింది. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి వల్లనే అశ్వరావుపేట మున్సిపాలిటీలో ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. ఇంతటి ఘన విజయం అందించిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ గెలుపులో సహకారం అందించిన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ , ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభిమానులకు, జూపల్లి రమేష్ అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ జారే సైన్యం సభ్యులు, అశ్వరావుపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, అశ్వరావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి యండి ఫజల్ భక్షి, కాక రమేష్ దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, యువ నాయకులు సురభి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారా? అయితే ఇవి కచ్చితంగా తెలుసుకోండి!



వచ్చే వారం తక్కువ ఉన్నప్పటికీ, పెట్టుబడిదారులకు లాభార్జన అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గౌడియం అండ్ ఉమెన్స్ హెల్త్ మెయిన్‌బోర్డ్ ఫిబ్రవరి 20న ప్రారంభమవుతుంది. ఫ్రాక్టల్ ఇండస్ట్రీస్, యష్టేజ్ ఇండస్ట్రీస్ (ఇండియా) లు కూడా సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంటాయి. వచ్చే వారం ప్రాథమిక మార్కెట్లో సబ్‌స్క్రిప్షన్ కోసం తక్కువ వస్తున్నప్పటికీ, సంపాదించడానికి పుష్కలంగా అవకాశాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. వచ్చే వారం ఒక మెయిన్‌బోర్డ్, రెండు మీవీజు మాత్రమే సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుస్తాయి. మెయిన్‌బోర్డ్ లలో గౌడియం అండ్ ఉమెన్స్ హెల్త్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడతాయి. ఇంతలో ఫ్రాక్టల్ ఇండస్ట్రీస్ యష్టేజ్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్ కూడా రాబోయే వారంలో బిడ్డింగ్ కోసం తెరవబడతాయి. రెండు మెయిన్‌బోర్డ్ ఫ్రాక్టల్ అనలిటిక్స్ ఫైనాన్స్ కూడా వచ్చే వారం స్టాక్ మార్కెట్‌లో ప్రారంభం కానున్నాయి.

**గౌడియం IVF అండ్ ఉమెన్స్ హెల్త్**

గౌడియం సబ్‌స్క్రిప్షన్లు ఫిబ్రవరి 20న ప్రారంభమై ఫిబ్రవరి 24న ముగుస్తాయి. ఈ మెయిన్‌బోర్డ్ అనేది 20.9 మిలియన్ షేర్ల బుక్-బిల్ట్ ఇష్యూ, ఇందులో 11.4 మిలియన్ షేర్ల తాజా ఇష్యూ, 09.5 మిలియన్ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. రాబోయే ధరల శ్రేణిని త్వరలో ప్రకటిస్తారు. సారథి క్యాపిటల్ అడ్వైజర్స్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్, బిగ్‌షేర్ సర్వీసెస్ ఈ ఇష్యూకి రిజిస్ట్రార్.

**ఫ్రాక్టల్ ఇండస్ట్రీస్**

ఫ్రాక్టల్ ఇండస్ట్రీస్ సబ్‌స్క్రిప్షన్లు ఫిబ్రవరి 16న ప్రారంభమై ఫిబ్రవరి 18న ముగుస్తాయి. ఈ నావీజు ఖూూ రూ.49 కోట్ల విలువైన బుక్-బిల్ట్ ఇష్యూ, 0.23 కోట్ల షేర్ల తాజా ఇష్యూ, వీటి విలువ రూ.49 కోట్లు. రాబోయే ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.205 నుండి రూ.216 వరకు నిర్ణయించబడింది. ఫైనాక్స్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్, ఖఫీఅఅ టెక్నాలజీస్ లిమిటెడ్ ఈ ఇష్యూకు రిజిస్ట్రార్.

**యష్టేజ్ ఇండస్ట్రీస్ (ఇండియా)**

యష్టేజ్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ ఫిబ్రవరి 18న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమై ఫిబ్రవరి 20న ముగుస్తుంది. ఈ రూ.88.88 కోట్ల విలువ గల స్థిర-ధర ఇష్యూ, ఇది పూర్తిగా కొత్త ఇష్యూ రూ.88.88 కోట్లు విలువ గల 0.81 కోట్ల షేర్లు. ఒక్కో షేరుకు రూ.110 ధర బ్యాండ్‌ను కలిగి ఉంది. అరుదర్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్, పీూూ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఇష్యూకు రిజిస్ట్రార్. ఫ్రాక్టల్ అనలిటిక్స్ ఫిబ్రవరి 16 సోమవారం దీూజు, చీూజులలో లిస్టింగ్ అవుతుంది. మరోవైపు ఖూూ ఫిబ్రవరి 16 సోమవారం దీూజు, చీూజు రెండింటిలోనూ జాబితా చేయబడుతుంది.

# తలరాతనే మార్చేసింది.. 1 లక్ష రూపాయలు రూ.14 కోట్లుగా మారింది..!



ఏదైనా స్టాక్ ఆర్థిక ఆరోగ్యం దాని దీర్ఘకాలిక విజయంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. గతంలో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌గా పిలువబడే నర్చ్యూర్ వెల్ ఇండస్ట్రీస్, దాని వ్యాపార నమూనాలో పెద్ద పరివర్తనకు గురైంది. ఇప్పుడు ఆహార రంగంలో బలమైన స్థానాన్ని.. కొన్నిసార్లు స్టాక్ మార్కెట్లో కేవలం పెట్టుబడికి మాత్రమే కాకుండా, ఓర్పు, విశ్వాసానికి ప్రతిఫలంగా నిరూచే స్టాక్‌లు ఉంటాయి. నర్చ్యూర్ వెల్ ఇండస్ట్రీస్ అలాంటి ఒక ఉదాహరణ. కేవలం 3 పైసలతో ప్రారంభమైన ఈ స్టాక్ 6 సంవత్సరాలలో రూ.1 లక్ష పెట్టుబడిని దాదాపు రూ.14 కోట్లుగా మార్చింది. ఈ స్టాక్ 1,40,000% కంటే ఎక్కువ రాబడిని ఇవ్వడం ద్వారా పెట్టుబడిదారులను ఆశ్చర్యపరిచింది. స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం అనేది తరచుగా లోతైన సముద్రంలో ముత్యాల కోసం వెతుకుతున్నట్లే. ఎల్లప్పుడూ ప్రమాదం ఉంటుంది. కానీ సరైన సమయం, సరైన ఆప్షన్లు, ఓపిక కలిసి వచ్చినప్పుడు ఫలితాలు అద్భుతమైనవిగా ఉంటాయి. ఇటీవల నర్చ్యూర్ వెల్ ఇండస్ట్రీస్ అటువంటి స్ఫూర్తిదాయకమైనవి. ఇది దాని దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు అసాధారణ రాబడిని ఇచ్చింది.గత ఆరు సంవత్సరాలలో కంపెనీ షేర్ల పనితీరు అద్భుతంగా ఉంది. ఆరు సంవత్సరాల క్రితం ఈ షేరు కేవలం 3 పైసలు (రూ.0.03) వద్ద ట్రేడవుతోంది. ఆ సమయంలో ఈ పెన్నీ స్టాక్ భవిష్యత్తును మార్చేస్తుందని ఎవ్వరు కూడా ఊహించి ఉండరు. నేడు ఈ షేరు దాదాపు రూ.42.30 స్థాయికి చేరుకుంది. ఈ సమయంలో ఇది దాదాపు 1,40,566% పెరిగింది. జనవరి 2024-ఆగస్టు 2025 మధ్య స్టాక్ బలమైన ర్యాలీని చూసింది. ఆ తర్వాత లాభాల బుకింగ్ కారణంగా దాదాపు 57% పడిపోయింది. కానీ సెప్టెంబర్ 2025 తర్వాత స్టాక్ తిరిగి ఊపందుకుంది. అలాగే పెట్టుబడిదారుల ఆశలను పునరుద్ధరించింది.

**మీరు ట్యాక్సీ బుక్ చేసుకుంటున్నారా..? మీకో గుడ్‌న్యూస్..!**

**రూ.1 లక్ష పెట్టుబడితో జీవితాన్ని మార్చే లాభాలు:**

ఆరు సంవత్సరాల క్రితం ఒక పెట్టుబడిదారుడు ఈ కంపెనీలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి, మార్కెట్ హెచ్చు తగ్గుల సమయంలో ఓపికగా ఉండి ఉంటే దాని విలువ నేడు దాదాపు రూ.14.10 కోట్లకు చేరుకుంది. ఇంత భారీ లాభం ఏ మధ్యతరగతి కుటుంబానికైనా జీవితాన్ని మార్చేది కావచ్చు. వాటాదారులకు ప్రయోజనం చేకూర్చే దిశగా కంపెనీ ముఖ్యమైన చర్యలు కూడా తీసుకుంది. ఇది ఏప్రిల్ 2024లో 1:1 బోనస్ షేరును అక్టోబర్ 2024లో 1:10 షేరు విభజనను ప్రకటించింది. ఈ కార్పొరేట్ చర్యలు ప్రారంభ పెట్టుబడిదారుల సంపదను మరింత పెంచాయి. ఈ ప్రాంత ప్రయాణికులకు బ్యాడ్‌న్యూస్.. ఈ రెండు మార్గాల్లో వందే భారత్ నిలిపివేత!

**కంపెనీ ఆర్థిక గణాంకాలు ఏమి చెబుతున్నాయి?**

ఏదైనా స్టాక్ ఆర్థిక ఆరోగ్యం దాని దీర్ఘకాలిక విజయంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. గతంలో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌గా పిలువబడే నర్చ్యూర్ వెల్ ఇండస్ట్రీస్, దాని వ్యాపార నమూనాలో పెద్ద పరివర్తనకు గురైంది. ఇప్పుడు ఆహార రంగంలో బలమైన స్థానాన్ని ఏర్పరచుకుంది. డిసెంబర్ త్రైమాసికం (26) ఫలితాల ప్రకారం, కంపెనీ లాభం గత సంవత్సరంతో పోలిస్తే 95% పెరిగి రూ.34.60 కోట్లకు చేరుకోగా, ఆదాయం 46% పెరిగి రూ.290 కోట్లకు చేరుకుంది.

# క్యాద్గిరా గ్రామంలో వెలిసిన ఈశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజాభిషేకాలు

## అన్నదాన కార్యక్రమం



**విజేత తాండూరు :** బషీరాబాద్ మండలం క్యాద్గిరా గ్రామంలో వెలిసిన శ్రీ ఈశ్వర దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం స్వామివారికి రంగ రంగ వైభవంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమాలు హారతులు ప్రసాద నైవేద్యాలు స్వామివారికి సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదములు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి జైపాల్ రెడ్డి, మాజీ, ఎంపిటిసి రాజేంద్రయ్య, ఉప సర్పంచ్ కాశీం పాషా, మాజీ ఉపసర్పంచ్ రమేష్,మల్ రెడ్డి పటేల్, ప్రభాకర్ రెడ్డి, మరియు గ్రామ యువకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అభిషేకము జరపడం జరిగింది

# అంగరంగ వైభవంగా రథోత్సవం



**విజేత,రాయికల్ :** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆఖరి ఘట్టమైన శివపార్వతుల రథోత్సవం కనుల పండుగ సాగింది. ఆదివారం ఆలయ కమిటీ మరియు ప్రధాన అర్చకులు మంగోలి సతీష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మునుగోటి రమేష్ శర్మ శివపార్వతుల కళ్యాణం, అభిషేకం మరియు స్వామివారికి బిల్వార్చన తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రోజున స్వామి వారి దర్శనం,రథోత్సవం డప్పు చప్పుల్లు మరియు మంగళవారం వాయిధ్యాలు మధ్యన కన్నుల పండుగ సాగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మంతెన మహేందర్, కోశాధికారి సాంబారు శ్రీనివాస్ లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో రామారావు



**విజేత, ములకలపల్లి :** కమాలపురం గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో రామారావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కమలాపురం నిర్మాణం లో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం సర్పంచ్ వగ్గేల రాధ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రజల సమస్యలు పరిష్కారానికి వేదిక అని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని పలు సమస్యలను ఎంపీడీవో రామారావు దృష్టికి తీసుకెళ్లి లో పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్, గ్రామస్తులు కుంజా రాంమూర్తి,గోగ్గల ఆదినారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత ప్రయాణికులకు బ్యాడ్‌న్యూస్.. ఈ రెండు మార్గాల్లో వందే భారత్ నిలిపివేత!



వందే భారత్ సర్వీస్ ఫిబ్రవరి 2019లో ప్రారంభమైందని, ప్రస్తుతం 82 రూట్లలో 164 రైళ్లను నడుపుతున్నామని తెలిపారు. ఈ రైళ్లలో మెరుగైన సస్పెన్షన్, సెమీ-హై-స్పీడ్ ఆపరేషన్, ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, ఎర్గోనామిక్ సీటింగ్, మినీ ప్యాంట్రీలు, సీసీటీవీ.. భారత రైల్వే చరిత్రలో వందే భారత్ రైళ్లు కొత్త మైలురాయిని సాధించాయి. ఈ సెమీ-హై-స్పీడ్ సర్వీస్ దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రారంభించింది. అలాగే మరిన్ని మార్గాల్లో కూడా ప్రారంభం కానుంది. అయితే రెండు మార్గాల్లో ప్రయాణికులకు నిరాశ కలిగించే వార్తలు వస్తున్నాయి. రెండు మార్గాల్లో వందే భారత్ సేవను నిలిపివేయాలని రైల్వేలు నిర్ణయించాయి. ఉదయపూర్- అహ్మదాబాద్ మధ్య కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే బోర్డు ఆమోదించింది. ఉదయపూర్ నుండి జైపూర్, ఆగ్రా వరకు ఉన్న రెండు మార్గాలు నిలిపివేసేందుకు నిర్ణయించింది. నార్త్ వెస్ట్రన్ రైల్వే ప్రకారం.. ఉదయపూర్ నగరం నుండి బయలుదేరే రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ వారం నిలిచిపోనున్నాయి. రైలు నంబర్ 20981/82 (ఉదయపూర్ నగరం-ఆగ్రా కాంట్-ఉదయపూర్ నగరం) ఫిబ్రవరి 15, 2026 నుండి నిలిపివేయనుంది రైల్వే. రైలు నంబర్ 20979/80 (ఉదయపూర్ నగరం-జైపూర్-ఉదయపూర్ నగరం) ఫిబ్రవరి 14, 2026 నుండి నిలిచిపోయింది.

# అదిరిపోయే గుడ్‌న్యూస్.. రూ.90 వేలకు తగ్గనున్న బంగారం ధర! ఆర్థిక నిపుణుల కొత్త అంచనా..!



బంగారం ధరలు రికార్డు గరిష్టాల నుండి పడిపోయాయి. రష్యా డాలర్‌తో వ్యాపారం చేయవచ్చనే నివేదికలు దీనికి కారణం. ఇది డీ-డాలరైజేషన్ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. 2027 నాటికి బంగారం ధరలు 10 గ్రాములకు రూ.1 లక్ష దిగువకు పడిపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025లో అద్భుతమైన రాబడిని అందించిన బంగారం 2026 జనవరిలో కూడా తన బుల్ రన్‌ను కొనసాగించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో 10 గ్రాములకు రూ.1,80,779 గరిష్ట స్థాయికి చేరుకుంది. గత శుక్రవారం వీజశ బంగారం రేటు 10 గ్రాములకు రూ.1,56,200 వద్ద ముగిసింది. ఇది దాని మునుపటి గరిష్ట స్థాయి కంటే దాదాపు రూ.24,500 లేదా 13.50 శాతం తక్కువ. అంతర్జాతీయ మార్కెట్లో జూవీజుశ బంగారం రేటు ఔన్స్‌కు 5,046.30 డాలర్ల వద్ద ముగిసింది. ఇది రికార్డు గరిష్ట స్థాయి 5,626.80 డాలర్ల కంటే దాదాపు 10.50 శాతం తక్కువ. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రష్యా అమెరికాతో డాలర్లలో వ్యాపారం చేయడానికి తిరిగి ప్రయత్నిస్తున్నట్లు వస్తున్న నివేదికల మధ్య బంగారం ధరల ర్యాలీకి బ్రేకులు పడేలా ఉన్నాయి. వార్తా సంస్థ బ్లూమ్‌బెర్గ్ ఉదహరించిన రష్యన్ అంతర్జాతీయ పత్రం క్రెమ్లిన్ అమెరికాతో ఆర్థిక భాగస్వామ్యాన్ని అన్వేషిస్తోందని సూచిస్తుందని వారు చెప్పారు. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన భాగం రష్యా, యుఎస్ డాలర్ ఆధారిత వాణిజ్య ఒప్పందానికి తిరిగి రావడం, ఇది రష్యాతో సహా బ్రిక్స్ దేశాల డీ-డాలరైజేషన్ ప్రయత్నాలకు పెద్ద దెబ్బ అవుతుంది. బ్రిక్స్ సభ్యులు తమ వాణిజ్య పరిష్కారాలలో యుఎస్ డాలర్ స్థానంలో బంగారాన్ని కూడబెట్టుకుంటున్నారని, కానీ రష్యా యుఎస్ డాలర్‌కు తిరిగి రావడం డీ-డాలరైజేషన్, బంగారం ధరల ర్యాలీపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు తెలిపారు. ఈ వార్తల నివేదికలపై రష్యా ఇంకా స్పందించాల్సి ఉంది.

**బంగారం ధరలు తగ్గుతాయా?**

బంగారం ధరల డిమాండ్-సరఫరా డైనమిక్స్‌లో నిర్మాణాత్మక మార్పును అంచనా వేస్తూ.. ూూజజు 360కి చెందిన అమిత్ గోయెల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఇప్పటికే ఔన్స్‌కు 5,626.80 డాలర్ల వద్ద, భారత్‌లో 10 గ్రాములకు రూ.1,80,779 వద్ద గరిష్ట స్థాయికి చేరుకున్నాయని అన్నారు. బంగారం తన నష్టాలను తొలగించడానికి చేసిన ప్రతి ప్రయత్నం తర్వాత గోల్డ్ డెడ్-క్యాట్ బౌన్స్ కనిపించింది. డీ-డాలరైజేషన్ ప్రక్రియలో ఇటువంటి నిర్మాణాత్మక మార్పు ప్రపంచ కేంద్ర బ్యాంకుల భయాందోళనలకు దారితీస్తుందని, బంగారానికి అనుకూలంగా డిమాండ్-సరఫరా అసమతుల్యతను తగ్గించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మొదటి ట్రిగ్గర్ పేపర్ బంగారం అమ్మకంలో వచ్చినప్పటికీ, అది చివరకు భౌతిక బంగారం ధరలను తాకుతుంది.

## 24 గంటలూ కన్పించాల్సిన అవసరం నాకు లేదు - పీఆర్ కల్చర్‌పై శోభిత

బాలీవుడ్‌లో పీఆర్ వ్యవస్థ మరీ ఎక్కువైందని నటీనటులు కొన్ని రోజుల నుంచి అసహనం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. తరచూ ఇంటర్వ్యూల్లో దీనిపై అభిప్రాయాలు పంచుకుంటున్నారు. దీంతో ఈ అంశం బీటౌన్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా నటి శోభిత ధూళిపాళ్ల పీఆర్ కల్చర్ గురించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు అలాంటివి ఏవీ అవసరం లేదన్న ఆమె.. అలాంటివి కొంతమందికే పనిచేస్తాయన్నారు.

ఇటీవలే 'చీకటిలో' అనే చిత్రంతో పలకరించిన శోభిత.. తాను ఈ చిత్రంలో నటించినందుకు ఎంతో ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. "ఈ ప్రాజెక్ట్ గురించి విన్నప్పుడు కథ నచ్చి లోతుగా తెలుసుకోకుండానే అంగీకరించాను. షూటింగ్ ప్రారంభించిన తర్వాత బాగా కనెక్ట్ అయ్యాను. ఇందులోని కొన్ని సన్నివేశాల్లో చక్కని పదజాలం ఉపయోగించారు. భాషపై పట్టులేకపోతే అలాంటి డైలాగులు చెప్పడం చాలా కష్టం. తెలుగు నా మాతృభాష కాబట్టి ఎలాంటి డైలాగునైనా సులువుగా చెప్పగలిగాను. డబ్బింగ్ చెప్పేసమయంలో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశాను" అని శోభిత అన్నారు.

ఇక ఇటీవల పెరిగిపోతోన్న పీఆర్ వ్యవస్థ గురించి శోభిత ప్రస్తావించారు. "నేను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. ముంబయికి చెందిన నటిని కూడా కాదు. వైజాగ్ నుంచి వచ్చి ప్రతి చిన్న విషయాన్ని నేర్చుకుంటూ ఈ స్థాయికి వచ్చా. నాకు పీఆర్ వ్యవస్థ సెట్ కాదు. అందుకే నాకు దానిపై ఆసక్తి లేదు. 24 గంటలూ అందరికీ కనిపిస్తూ ఉండాలి.. అందరూ నా గురించి మాట్లాడుకోవాలి అని అనుకోను. పీఆర్ కల్చర్ కొంతమందికి పనిచేస్తుంది. అది పూర్తిగా వారి వ్యక్తిగత విషయం. నా సొంత విషయాలపై నాకు స్పష్టత ఉంది. ఇలాంటివి నాకు అవసరం లేదు" అని శోభిత అన్నారు. ఆమె తాజా చిత్రం 'చీకటిలో' అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.






## 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్‌ల పెళ్లి

మార్చి4న హైదరాబాద్‌లో రిసిప్షన్ అంటూ ప్రచారం

టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ– హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక్ అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్‌పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్థమవుతుంది. రష్మిక – విజయ్‌లతో కలిసి పని చేసిన దర్శకులు, టెక్నీషియన్లు, సన్నిహితులు కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, స్టార్ హీరోలు హాజరవుతారనే అంచనాలు ఉన్నాయి.

## ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం



ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక టైటిల్ వివాదాలు




సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అ÷–జబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన 'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ కందుకూరి నటించిన 'చాయ్ వాలా' సినిమాకు కూడా సెన్సార్ కష్టాలు తప్పలేదు. ఈ టైటిల్ వాడకూడదని బోర్డు పట్టుబట్టడంతో, చిత్ర యూనిట్ తమ వర్కింగ్ టైటిల్ అయిన 'నవాబ్ కేఫ్'ను ఖరారు చేసింది. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఈ ఎమోషనల్ డ్రామా ఫిబ్రవరి 20న కొత్త పేరుతో థియేటర్లలోకి రానుంది. చిన్న సినిమాలకు టైటిల్ అనేది బ్రాండింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి సమయంలో సెన్సార్ బోర్డు నిబంధనలు చిన్న నిర్మాతలకు భారంగా మారుతున్నాయి.

## మార్చిలో రానున్న ఉస్తాద్ భగత్ సింగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్, మాస్ అటిట్యూడ్ పోస్టర్‌లో హైలైట్ కావడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపైంది. గతంలో పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన గబ్బర్ సింగ్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించి పవన్ కెరీర్‌లో ప్రత్యేక స్థానం సంపాదించింది. అదే కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా మాస్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com